# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 20, ఏప్రిల్ 2023 | 16 పేజీలు

## వచ్చేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే

- కేసీఆర్ పాలన ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లుంది
- ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించిన సిఎం కేసీఆర్
- బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క - కొనసాగిన పీపుల్స్ మార్చ్



2లో...

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్

ఉ॥ 04 : 29



## సమాజోపయోగ ఆవిష్కరణలపై విద్యార్థులు మరింత దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



2వ పేజీలో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమాజోపయోగ వినూత్న ఆవిష్కరణలపై విద్యార్థులు మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ వేదికగా నాలుగు రోజుల పాటు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఫెస్టివ్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ 2023 ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచిన ఇరువురు జిల్లా విద్యార్థినులను బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ జిల్లా కలెక్టర్ అభినందించారు.

## నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి

- రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నేర విచారణ సమర్థవంతంగా నిర్వహించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పోలీసులకు సూచించారు. 2లో...



# నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.పెండింగ్‌లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్,ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి,కేసులు ఛేదించాలని సూచించారు.నేరాలను నియంత్రణలో సిసి కెమరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని,సిసి కెమరాల పనితీరును ప్రతిరోజు చెక్ చేసుకోవాలని,పనిచేయని సీసి కెమరాలు గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి ఫిర్యాదులను స్వీకరించి,ప్రజలకు సత్వర న్యాయం చేయాలని సూచించారు.ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టువారు జారీ చేసిన నాన్‌బెయిల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకొని తిరుగుతున్న నేరస్తులపై అమలు పరచడానికి అధికారులు సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు.జిల్లాల,రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి,సరఫరా చేసే మూలాలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బంధీగా నియంత్రించాలన్నారు.అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా,ఇసుక అక్రమ రవాణా,పేకాట,గుడుంబా,పిడిఎస్ రైస్,వాటిపై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్టు చేయాలని సూచించారు.

**రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్‌లపై నిరంతర పర్యవేక్షణ....** పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు.అర్థరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ,అసాంఘీక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.





**రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి....:** జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏ విధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్లపై భారీ కేడ్స్‌ను పెట్టాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ డ్రైవ్ టెస్టులు,వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

**సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుపై ప్రత్యేక దృష్టి సారించాలి...** సామాజిక మాధ్యమాల విద్వేషాలతో కూడిన వ్యాఖ్యలు,ఇతరుల మనో భావాలను దెబ్బతీసేలా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యూట్యూబ్,ఫేస్‌బుక్ ఇంస్ట్రాగ్రామ్, వాట్సాప్‌లో అసభ్యకరమైన,అవమానకరమైన విద్వేషపూరితమైన పోస్టులు పెట్టి సొంత అభిప్రాయాలను ప్రజల అభిప్రాయంగా చిత్రీకరించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో డిఎస్పీ ప్రకాష్, రవీంద్రరెడ్డి, రవీంద్రకుమార్, ఎస్బి డిసిఆర్బి ఐటీ కోర్ ఇన్స్పెక్టర్‌లు రాజశేఖర్‌రాజు, శ్రీనివాస్, సరిలాల్, సిఐలు, రాంచందర్‌రావు, రమణమూర్తి, కోటేశ్వర్, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు డిసిఆర్బి, ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే

మొదటి పేజి తురువాయి..



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలతో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. పెద్దపల్లి జిల్లాలో రెండవ రోజు బుధవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగింది. హనుమంతుని పేట నుంచి ప్రారంభమైన ఈ యాత్ర పెద్దపల్లి మండలంలోని రాంపల్లి, జగన్నాథ పూర్, మారేడగొండ, కాల్వశ్రీరాంపూర్‌లలో కొనసాగింది. ఈ సందర్భంగా అన్ని మండలంలోని అన్ని వర్గాల ప్రజలను ఆయన కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. గౌడ కులస్తులను కలిసి వారితో కాసేపు ముచ్చటించారు. మారేడుగొండ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సిఎం కెసిఆర్, గద్దెనెక్కాక వాటిని విస్మరించారని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల మీద ఏర్పడ్డ తెలంగాణలో కేవలం కెసిఆర్ కుటుంబంలో మాత్రమే అవి జరుగుతున్నాయని, నీళ్లు, నిధులు కెసిఆర్ నియోజక వర్గానికి, నియామకాలు కెసిఆర్ కుటుంబంలోనే జరుగుతున్నాయని అన్నారు. అన్నారు. కెసిఆర్ పాలన ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లుందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో బిసిలకు ఒరింగిది ఏమీ లేకపోగా పూర్తిగా అన్యాయయం జరుగుతుందని బిసి జనాభా లెక్కలు ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగాల్లో బిసిలకు రిజర్వేషన్లు దక్కకుండా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ 34శాతం ఉండగా, దాన్ని 18శాతానికి కుదించి అన్యాయం చేశారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఏ వర్గానికి జరిగింది ఏమీ లేదని, కేవలం కల్వకుంట్ల వర్గం మాత్రమే లబ్ధిపొందుతుందని అన్నారు. బిఆర్ఎస్ పాలనతో తెలంగాణ విసిగి వేసారిపోయి ఉన్నారని, ఈసారి కెసిఆర్ సర్కారుకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధమవుతున్నారని అన్నారు. ఇక కేంద్రంలో మోడీ పాలన గురించి చెప్పాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు అందుబాటులో ఉన్న ధరలను మోడీ సర్కారు ఆకాశానంటించాయని అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో ఉన్న గ్యాస్ ధరకు, ఇప్పుడు గ్యాస్ ధరకు వ్యత్యాసం ఒక ఉదాహరణని చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ, సామాన్యుల నడ్డి విరుస్తూ మోడీ పాలన కొనసాగిస్తుందని, పర్మినెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక వర్గాన్ని అణిచివేస్తున్నారని అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రతో కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీకి వచ్చిన ఆదరణను జీర్ణించుకోలేక పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి ప్రశ్నించే గొంతులు లేకుండా మోడీ సర్కారు నొక్కివేస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో మోడీ, కెసిఆర్ సర్కార్లకు అటు దేశ, ఇటు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడే రోజులు ముందున్నాయని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పార్లమెంట్ ఇన్‌ఛార్జి కొలిపాక సుజాత, జడ్పిటిసి ఘంట రాములు, టిపిసిసి సహాయ కార్యదర్శి పెర్క శ్యాం, పొట్ల నాగేశ్వర్ రావు తదితరులున్నారు.

# సమాజోపయోగ ఆవిష్కరణలపై విద్యార్థులు మరింత దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

మొదటి పేజి తురువాయి..



విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్లు సంపత్ కుమార్, కె.శ్యాంసుందర్ రెడ్డిలను జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా విదా ్య శాఖ అధికారి డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ఎం.శ్రీనివాస్, కె.రాజ్‌కుమార్ తదితరులున్నారు.

# క్యూఆర్ కోడ్‌తో మీ పోలీస్ స్టేషన్‌కు రేటింగ్ ఇచ్చి మీ అభిప్రాయాన్ని తెలపండి

**- ప్రజాభిప్రాయాన్ని స్వయంగా పరిశీలించనున్న జిల్లా ఎస్పీ**






**సిరిసిల్ల, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్యూఆర్ స్కాన్, వాట్సాప్ నెంబర్ గల పోస్టర్ అటించబడి ఉన్నాయని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతిఒక్కరూ ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా స్టేషన్ మీద మీకు ఉన్న అభిప్రాయాన్ని తెలిపి రేటింగ్ ఇవ్వాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్‌కు సంబంధించిన పోస్టర్‌ను పోలీసు అధికారులతో కలిసి బుధవారం ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ స్టేషన్ సిబ్బంది, అధికారుల పనితీరుకు సంబంధించి మీకు స్టేషన్ మీద ఉన్న అభిప్రాయం మరియు రేటింగ్ ఇవ్వడానికి క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మీ మీ మొబైల్ ఫోన్‌లో క్యూఆర్ స్కాన్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మీ అభిప్రాయం తెలపాలని క్యూఆర్ సదుపాయం లేనివారు 6303922572 నెంబర్‌కు వాట్సాప్ మెసేజ్ రూపంలో మీ అభిప్రాయం తెలపాలని అన్నారు. మీ మొబైల్‌లో ఉన్న క్యూఆర్ స్కానర్ ద్వారా కోడ్‌ను స్కాన్ చేయగానే మీ యొక్క మెయిల్ ద్వారా కానీ ఫోన్ నెంబర్ ద్వారా లాగిన్ కావాలని, లాగిన్ ఐన తర్వాత ఒక ఫామ్ ఓపెన్ అవుతుంది అని అందులో మీ పోలీస్ స్టేషన్ సెలెక్ట్ చేసుకొని మీ మొబైల్ నెంబర్ నమోదు చేసుకోవాలని మీరు దరఖాస్తు ఇస్తే దరఖాస్తు నెంబర్, ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే ఎఫ్ఐఆర్ నెంబర్, దరఖాస్తు అప్లోడ్ చేసి మీరు ఇచ్చిన దరఖాస్తు పై స్టేషన్ హౌస్ అధికారి, మిగతా సిబ్బంది ఎలా స్పందించారు, పోలీస్ స్టేషన్ నందు పరిశుభ్రత మరియు పచ్చదనం, పోలీస్ స్టేషన్‌లో ఉన్న వసతులకు సంబంధించిన మీ అభిప్రాయం తెలపాలన్నారు. ఇంకా ఏమైనా పోలీస్ స్టేషన్లలో మెరుగుపరచాల్సిన విషయాలకు సంబంధించి అభిప్రాయాలు కూడా తెలపవచ్చన్నారు. క్యూఆర్ స్కాన్ ద్వారా వాట్సాప్ మెసేజ్ ద్వారా తెలిపిన మీ అభిప్రాయాలను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించనున్నారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచి డీఎస్పీ రవికుమార్, సిఐ అనిల్ కుమార్, ఉపేందర్, కరుణాకర్, సిబ ్బంది పాల్గొన్నారు.

## రైతుల ప్రాణాలు మింగుతున్న ధరణి, కాపాడే నాథుడు ఏడీ

**- సంవత్సరం గడుస్తున్నా ఫైల్‌కు కదలిక లేదంటున్న బాధితులు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యు శాఖలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ధరణితో సామాన్యుడికి కష్టాలు తీరుతాయని కోటి ఆశలు పడిన రైతులకు కొత్తగా కోరి వస్తున్న కష్టాలకు బెంబేలు పడుతున్నారు. నాటి రెవెన్యు సేవలకు నేటి ధరణి సేవలకు ఎంతో వ్యత్యాసం ఉందని అంటున్నారు. ధరణి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడం వెరసి సమస్యలు ఇంకా పెరుగుతున్నాయని, మిస్సింగ్ ఎక్స్‌టెంట్ పేరుతో వందలాది ఫైల్స్ మీసేవ ద్వారా కలెక్టర్ లాగిన్‌లో ధరఖాస్తు చేసి యేడాది గడిచిందని, ఇప్పటి వరకు ఎటువంటి కదిలిక లేకపోవడం వలన ఎన్నో ఇబ్బందులు పడవల్సి వస్తుందని, రైతు ఎదుర్కొనే ప్రతి భూసమస్య కలెక్టర్ లాగిన్‌లో ధరఖాస్తు చేస్తే మోక్షం ఎప్పుడనే గ్యారంటీ లేదంటున్నారు. రోజుకో ఆప్షన్ ఆన్‌లైన్‌లో పెట్టి రైతులను ఊరించి, సమస్యకు పరిష్కారం మాత్రం చూపింది లేదంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాలకు సంబంధించిన అన్ని భూసమస్యలు అన్‌లైన్ ధరఖాస్తుతో బాటు అన్‌లైన్‌లోనే పరిష్కారం మాత్రం లేకుండా పోయిందని అంటున్నారు. ఒక్క నూతన భూరిజిస్ట్రేషన్లు తప్ప ధరణి ఆప్షన్‌లో మరే ఇతర సమస్యలు పరిష్కారం అయిన సంఖ్య పదుల స్థానంలో కూడా లేకపోవడం దురదృష్టకరం. ఈ ధరణి ఇలానే కొనసాగితే రైతు భూసమస్యలు పెరిగి రైతు బలవణ్మరణరాలు కూడా పెరుగుతాయేమో అని నిపుణులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇటీవల కరీంనగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయం ముందు తన భూమి ఆన్‌లైన్‌లో నమోదు కావడం లేదనే సమస్యతో విసిగి పోయిన రైతు ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు తెలిసింది. భూమి ఆన్‌లైన్‌లో చూపించకపోవడం, పాత పాస్‌బుక్ ఉండి, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉండి, పట్టాలో లేకపోవడం, నమోదు కాకపోవడం, పట్టాలో ఉండి విస్తీర్ణంలో సర్దుబాట్లు చేయుట గురించి వంటి సమస్యలు తీరుకండా ఉన్నాయని అంటున్నారు. అయ్యా ప్రజా పాలకులారా, అధికారులారా రైతు భసమస్యల పరిష్కారం కొరకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి చనిపోతున్న రైతుల చావులకు అడ్డుకట్ట వేసి కుటుంబాల శోకాన్ని ఆపాలంటూ రైతులు వేడుకుంటున్నారు.

# తెగిపడిన విద్యుత్ వైర్లు తగిలి గాయపడిన గీతా కార్మికుడు

**- ద్విచక్ర వాహనం బోల్తాపడి విరిగిపోయని కుడిచేయి**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామానికి చెంది కందుకూరి శ్రీనివాస్‌గౌడ్ (45) అనే గీతా కార్మికుడు బుధవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో తెగి నేలపై పడిపోయి ఉనన విద్యుత్ లైన్ వైరు ద్విచక్ర వాహనానికి తగిలి బోల్తాపడిన సంఘటనలో కుడిచేయి విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. బతుకు దెరువు కోసం శ్రీనివాస్‌గౌడ్ ప్రతిరోజు తాటిచెట్టు ఎక్కి కల్లు తీసుకుని అవసరమైతే కల్లు అమ్ముకొని ఒకవేళ అమ్మకపోతే ఇంటి దగ్గరపెట్టి ఉపాధిహామీ పనులకు వెళ్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 5 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పెద్దవేని ఎల్లయ్య వ్యవసాయ బావి సమీపంలో తెగిపడి ఉన్న సరఫరాలేని విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనానికి తగిలింది. దీంతో ద్విచక్ర వాహనం బోల్తాపడగా శ్రీనివాస్గఔడ్ కుడిచేయి విరిగి గాయపడ్డాడు. వెంటనే గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు సంఘటన



స్థలానికి చేరుకొని మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ విద్యుత్ సరఫరాలేని విద్యుత్ వైరు తగిలి చేతు విరిగి గాయపడిన అతనికి సెస్ సంస్థ తరపున ఆర్థికసాయం అందించాలని గౌడ సంఘం ప్రతినిధి పందిర్ల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.

# దండగన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

పాలకుర్తి, ప్రభాతవార్త.


గతంలో సీమాంధ్ర పాలకులు దండగన్న వ్యవసాయాన్ని ప్రస్తుతం పండగలా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలోని పుట్నూరు, జయ్యారం, గుడిపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. సమైక్య పాలనలో రైతుల ఆత్మహత్యలు ఉండేవని, సిఎం కెసిఆర్ పాలనలో రైతుల ముఖాల్లో ఆనందంతో నిండి ఉందని అన్నారు. దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా రైతులకు సిఎం కెసిఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతు



బంధు, రైతు బీమా, సకాలంలో ఎరువులు, ఉచిత కరెంట్, సాగునీరు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. తెలంగాణలో సాగునీరు లేక బీడువారిన భూములను సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సస్యశ్యామలంగా మార్చిన మహానీయులు సిఎం కెసిఆర్ అన్నారు. ఇక్కడ అమలవుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను దేశ రైతులు కోరుకుంటున్నారని, అందుకే దేశ రైతుల ఆకాంక్ష మేరకు దేశ రాజకీయాల్లోకి వెళ్లారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్ధతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమాల్లో ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, సర్పంచ్‌లు చింతకింది నర్సమ్మ, కొప్పు పుష్పలత రాజేశం, రావుల శారద, పున్నం సాగర్, గోంద్ర చందర్, ఉప సర్పంచ్‌లు విష్ణు గౌడ్, మల్లేశం, ప్రసాద్ గౌడ్, నాయకులు అల్లం రాజయ్య, చింతకింది సత్యనారాయణ, కాసర్ల కిరణ్, కాసర్ల ఆశాలు, మదన్మోహన్ రావు, దొమ్మేటి వాసుతోపాటు మండల వ్యవసాయాధికారులు తదితరులున్నారు.

# దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం, ఇంటి స్థలాలు వర్తించేలా కాంగ్రెస్ తరుపున ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి...

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులందరికీ దళిత బధు పథకం, ఇంటి స్థలాలు వర్తింపజేసేలా కాంగ్రెస్ తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామం వద్ద బస చేస్తున్న సిఎల్పి నేత భట్టి విక్రమార్కను బుధవారం ఉదయం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యలను, వారి ఆర్థిక పరిస్థితులను సిఎల్పి నేత భట్టి విక్రమార్కకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న వాటి గురించి ఎత్తడం లేదని తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకం అమలు చేస్తున్నప్పటికీ దళిత జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇవ్వాలని, దళిత బంధు పథకం వర్తింపజేయాలని కాంగ్రెస్ తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. అందుకు స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులకు దళిత బంధు పథకం వర్తింప చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని, దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాడుతామని హామీ ఇచ్చారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ వంగ కరుణ**

గంభీరావుపేట, ప్రభాతవార్త :

దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీపీ వంగ కరుణ పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, ఎంపిటిసి కవిత, సింగిల్విండో ఉపాధ్యక్షులు రామాంజనేయులుగౌడ్, సింగిల్విండో డైరెక్టర్ మల్యాల రాజ్వీర్, బిఆర్ఎస్ నాయకులు హనుమంతరావు, వంగ సురేందర్‌రెడ్డి, జంగంపల్లి శేఖర్‌గౌడ్‌లతో పాటు సింగిల్విండో సిబ్బందితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గజసింగవరం గ్రామంలో సింగిల్విండో ఆధ్వర్యంలో నెలకొల్పిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచి సుతారి బాలరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవారెడ్డిలతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓసిపి 3 బేస్ వర్క్ షాప్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ బుధవారం అవగాహన కల్పించారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తలకు రూమాలు లేక టోపీ ధరించాలని, తెలుపు రంగు దుస్తులను ధరించాలని, రోజుకు 4 నుంచి 5 లీటర్ల ప్యూరిఫైడ్ నీటిని తీసుకోవాలని, నీరు శాతం అధికారంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. నాన్ వేజ్, మసాలాలు, టీ, కాఫీ తగ్గించి ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఓడి రామక్రిష్ణ, వెల్ఫేర్ ఆఫీసర్ సురేందర్, ఫిట్ సెక్రటరీ ఆవునూరి రాజేశం తదితరులున్నారు.

# దేశాయిపేటలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలో బుధవారం ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు తోక స్వామి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హనుమాన్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతిఒక్క ముదిరాజ్ కులస్తులు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి కేటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. మంత్రి కేటిఆర్ చొరవతోనియోజకవర్గం ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో అన్ని రాజకీయ పార్టీలు అధిక జనాభా కలిగి ఉన్న లింగాయత్ వక లిగ కులాలను ప్రసన్నం చేసుకోవడం వారికే ఎమ్మెల్యే సీట్లు ఇచ్చేందుకు పోటీపడుతున్నాయని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని అధిక జనాభా ఉన్న తెలంగాణలో ముదిరాజులకు ఆ దశలో సీట్లు కేటాయించాలని కోరారు. అందుకు ప్రతిఒక్క ముదిరాజ్ ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండలశాఖ అధ్యక్షులు ఈరబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు తోకల దేవదాసు, రామచంద్రం, పిట్ల శ్రీమతి మెతుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతి కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని గంబీర్‌పూర్ గ్రామానికి చెందిన యాగండ్ల మనోజ్ అనారోగ్యంతో, గట్ల గంగారాం కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతు సిందూజరాజశేఖర్, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ దాసరి గంగాధర్, ఎంపీటీసీ రమేష్‌గౌడ్, శీలం మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, సాగర్‌రావు, భాస్కర్, తిరుపతి, ఎంపీ సత్తార్, రమేష్, వినోద్‌రెడ్డి, గడ్డం అరుణ్, హరీష్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు వెంకటేష్, శ్యామ్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ పాలక వర్గ సభ్యులకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను దళిత ప్రజాప్రతినిదులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్ది నర్సయ్య, కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు కొంపల్లి సురేష్, కోశాధికారి చిలివేరి రాజశేఖర్‌లతో పాటూ కార్యవర్గ సభ్యులను సర్పంచ్‌లు వనతడుపల అంజయ్య, దుంపల రాజనర్సయ్య, ముత్తయ్య, లింగారెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బలిజ పద్మరాజరెడ్డి, బద్ది సుజాతమురళిలు శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి ఉన్నత చదువులు చదివి దళితులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, న్యాయరంగంలో రాణించే న్యాయవాదులు దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి న్యాయం జరిగేంతా వరకు పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని ఎస్ఈఆర్‌పీ- డీఆర్‌డీఏ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని పెగ్గెర్ల, భూషణ్‌రావుపేట్, చింతకుంట గ్రామాల్లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచ్‌లు కూన సులోచనశ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బైర హేమలతమల్లేశంగౌడ్, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, రమేష్, బొద్దు బాలు, ఎఎంసీ చైర్మెన్ సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీడీఓ జనార్దన్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ పోతు నరహరి, సీసీలు అంజయ్య, అశోక్, వీఓఏలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్‌ల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం ప్రజలకు అందజేసే రంజాన్ కానుక ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని 24వ వార్డుల్లో ఆ వార్డు బీఆర్ఎస్ ఇంచార్జీ నాయకులతో కలిసి ముస్లీం మహిళలకు రంజాన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపేద ముస్లీంలకు తోఫాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ అన్ని వర్గాల వారి పండుగలను గౌరవిస్తూ పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ అందరికీ సుముచిత గౌరవం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, మైనార్టీ నాయకుల బారీ, శంశోద్దీన్, ఫిరోజ్, పర్వేజ్, సమీర్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# స్క్రిప్ట్ చదివి మాట్లాడిన భట్టి విక్రమార్క

### - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ సీనియర్ నేత భట్టి విక్రమార్క తన పీపుల్స్ మార్చ్‌లో భాగంగా పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమం సందర్భంగా వాస్తవాలు, అవాస్తవాలు తెలుసుకోకుండా స్క్రిప్ట్ చదివి మాట్లాడారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చెరువుల్లో మట్టి అమ్ముకున్నాడంటూ అనడంలో ఏ మాత్రం నిజం లేదని, నియోజక వర్గంలో చెరువు మట్టి వ్యాపారం చెసింది కాంగ్రెస్ వారేనని అన్నారు. మున్సిపల్ సంబంధించిన ఫైళ్లపై చైర్మన్ సంతకాలు పెట్టడం తప్పా, చైర్మన్ కాకుండా మరెవరు సంతకాలు పెడుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో ఎమ్మెల్యేగా మున్సిపల్ అభివృద్ధిని నిత్యం పర్యవేక్షిస్తూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మీరు మీ నియోజక వర్గ పరిధిలోని మదిర మున్సిపాలిటీ అభివృద్ధిలో జోక్యం చేసుకోవడం లేదా అని ప్రశ్నించారు. మదిర అభివృద్ధికి ఎలాంటి సూచనలు, సలహాలు ఇవ్వడం లేదా అని, మదిర పట్టణ ప్రజల బాగోగులను పట్టించుకోవడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ మీ పార్టీ నుంచి పోటీ చేయాలనుకుంటున్న వ్యక్తి గతంలో ఒక పర్యాయం ఎమ్మెల్యేగా వెలగబెట్టి చేసింది ఏమీ లేదని, ఆయన చేసిన అభివృద్ధి చెప్పుకోలేక ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక తప్పుడు సమాచారం ఇచ్చి ఆరోపణలు చేయించాడని, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యవహార తీరుపై మీరు దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఫహీం, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ జడల సురేందర్, బిఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, ఫైద రవి కుమార్, పెద్ది వెంకటేష్, కుంభం సంతోష్, వెన్నం రవీందర్, తలారి సాగర్, కోట సమ్మయ్య గౌడ్, కాశిపాక వాసు, శ్రీనివాస్, తాళ్ల కళ్యాణ్, కొప్పుల అజిత్ తదితరులున్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో ప్రజాప్రతినిధులు ముందుండాలి

### - గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అభివృద్ధి, సంక్షేమంలో ప్రజాప్రతినిధులు ముందుండి గ్రామాలను సుందరీకరణ చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కోట్లాది సాధించుకున్న తెలంగాణలో కోట్లాది రూపాయలతో గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పని చేస్తున్నారని అన్నారు. గ్రామాలు పట్టుకొమ్మలాంటివని, అలాంటి గ్రామాల అభివృద్ధి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి గ్రామంలో అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిధులు కేటాయించి సిసి రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణంతోపాటు మంచినీటి వసతి, కుల సంఘాల భవనాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలలో ప్రతి ఇంటిలో ఒక లబ్ధిదారుడు ఉన్నారని తెలిపారు. మండల సమావేశంలో పలువురు సర్పంచ్‌లు ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులను నిలదీశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, వైస్ ఎంపిపి రాజయ్య, మండల కో ఆప్షన్ హబీబ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులున్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండ కేసీఆర్

కోరుట్ల, ప్రభాతవార్త



పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 75లక్షల విలువ గల కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కింద రూ. 55లక్షల విలువ గల 55చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పట్టణ, మండలానికి సంబంధించిన నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడానికి సీయం సహాయ నిధి నుండి పట్టణానికి, మండలానికి మంజూరైన సీయం రిలీఫ్ ఫండ్ 56చెక్కులు రూ. 20లక్షల 84వేలు, 111చెక్కులు 75లక్షల 85 380చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బందు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నం అనీల్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగాస్టేషన్ ఫైర్ ఆఫీసర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది రమ్య ఆధ్వర్యంలో వాణిజ్య సముదాయాలు, ఆస్పత్రిలో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను పలువురికి వివరించారు. అనంతరం ముందస్తు చర్యల్లో భాగంగా చర్యలు తీసుకోవడానికి వారిని ఉత్తేజ పరిచి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.మల్లిఖార్జున్, మున్సిపల్ సిబ్బంది, పలు వ్యాపార సముదాయాలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో రామకృష్ణ విద్యార్థుల ప్రభంజనం

కోరుట్ల, ప్రభాతవార్త

శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో బీకాం విభాగంలో గెల్లె కావ్య 9.38 సాధించి యూనివర్సిటీలోనే మొదటి స్థానం సాధించగా జికూరి తనుజ 9.25, రాజ్ పురోహిత్ నికిత 90.7, బీఎస్సీ విభాగంలో తోట రచన 9.17, కొండూరి పూజ 9.02లతో సుమారు 23మంది విద్యార్థులు 8.0అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపక బృదం ప్రత్యేకంగా గోల్డ్‌మెడల్‌తో అభినందించారు.

# జగిత్యాల వార్త

## ధాన్యం అమ్మిన రైతుల వివరాలు టాబ్‌లో సక్రమంగా నమోదు చేయాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మిన ధాన్యం వివరాలను టాబ్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఎపియం వి.గంగాధర్ అన్నారు.బుధవారం జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో సెర్ప వరిధాన్యం కొనుగోలు కేంద్రాల విఓఏలకు బుక్ కీపర్లకు టాబ్ డేటా ఏంట్రీపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.ఇట్టి శిక్షణను జిల్లా ట్రెనర్ కళ్యాణ్ ఇవ్వడం జరిగింది.ఈసారి కొత్తగా టాబ్‌లో ట్రక్ వివరాలు అంటే కేంద్రం వచ్చిన లారీకి సంబంధించిన ఫోటోను నాలుగు రకాలుగా తీసి అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.కేంద్రాల్లో ధాన్యం తెచ్చిన రైతుల నుండి తప్పనిసరిగా ఆధార్‌కార్డు,బ్యాంక్ పాస్‌బుక్,పట్ట పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు తీసుకొని,రైతు తెచ్చిన ధాన్యం వివరాలు టాబ్‌డేటాలో సరిపోతుందా లేదా



చూడాలని,దాని వల్ల ధాన్యం అమ్మిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డేటా నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియ జేయడం జరిగింది.ఎకరానికి 80 సంచులు అంటే 32 క్వింటాళ్ల టాబ్‌లో నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని,కాబట్టి ధాన్యం తెచ్చిన రైతు వివరాలు ముందుగానే సెంటర్‌లో ఉన్న టాబ్ లాగిన్‌లో వెరిఫికేషన్ చేసి భూమి వివరాలు సరి పోతుందా లేదా అని చూడాలని తెలపడం జరిగింది.జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో 23 సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయడం జరిగిందని,కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సేకరణ చేయాలని తెలియ జేయడం జరిగింది.ఎపియం వి.గంగాధర్, శిక్షకుడు కళ్యాణ్,సిసిలు పి.గంగారాం, బి.రవీంధర్,పి.విద్యాసాగర్,సిహెచ్ సంతోష్, 23 కొనుగోలు కేంద్రాల వివోఏలు,టాబ్ డేటా బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపైనే అక్రమ నిర్మాణాలుపై స్పందన

### జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలిజిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలని 47వ వార్డుకు చెందిన కోటగిరి మోహన్ అనే వ్యక్తి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఫిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా కోటగిరి మోహన్ మాట్లాడుతూ వార్త దినపత్రికలో ఈనెల 18న రోడ్డపైనే అక్రమ నిర్మాణాలు అనే స్టోరీ రావడం జరిగిందని ఇంకా జగిత్యాల మున్సిపల్‌కి ఏదన్న పిర్యాదు చేస్తే దానిని స్పందించడం లేదు.చిన్న చిన్న సమస్యలు కూడా మీ దృష్టికి తీసుకొని రావడం జరుగుతుంది.జగిత్యాలలో మోరీలు శుభ్రం చేయమని నిన్న ఒక వార్డు కౌన్సిలర్ పిర్యాదు చేయడం జరిగింది.అక్రమ కట్టడాలు చాలా వరకు జరుగుతున్నాయని,ఇంకా ఇలాంటి చిన్న చిన్న విషయాలు కూడా మున్సిపల్ కమీషనర్ పట్టించుకోవడం లేదని,టిఆర్‌నగర్ 47,48 వార్డులలో కూడా చాలా వరకు అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని,వాటిని కూడా పట్టించుకోవడం లేదని,ఏమన్నా అడిగితే మున్సిపల్ కమీషనర్ నాకు లక్ష పనులు ఉంటాయి అని సమాధానం ఇస్తున్నారని కలెక్టర్ చెపితే నేను పని చేయడానికి నాకు 50 చేతులు 50 కాళ్లు లేవని సమాధానం ఇచ్చాడని,కావున మున్సిపల్ కమీషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## రంజాన్ తోఫా అందజేసిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల,ప్రభాతవార్త :




ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ప్రజలకు ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా దుస్తులు కౌసర్ మజీద్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశానుసారం అందజేసిన బల్దియా చైర్మన్ గోలి శ్రీనివాస్.చైర్మన్ మాట్లాడుతూ జగిత్యాల ప్రతి ఒక్కరూ ధనిక పేద తేడా లేకుండా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నారని తెలిపారు.రంజాన్ పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ క్యాదసు నవీన్,సదర్ రాజ్ మహమ్మద్,మైనార్టీ నాయకులు ఖలీల్ భాయి,మహమ్మద్ మోయిజ్,బబుద్దిన్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాలు

జగిత్యాల,ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎలగుర్తి లక్ష్మినారాయణ బుధవారం తెలిపారు.లక్ష్మినారాయణ విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాల పట్టణం ధర్మపురి రోడ్డులో ఉన్న బిఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాలకు సంబంధించిన మండల పదాధికారులు,జిల్లా పదాధికారులు పాల్గొని భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించనున్నట్లు లక్ష్మినారాయణ తెలిపారు.ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తుల శ్రీనివాస్,దొనకొండ నరేష్‌లు ఉన్నారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల చైతన్య టెక్నో స్కూల్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే 2023ను నిర్వహించడం జరిగింది.చిన్నపిల్లలు వివిధ వేషధారణలో వచ్చి వారు పూర్తి చేసిన తరగతి సర్టిఫికేట్లను తీసుకొని అత్యంత ఆనంద ఉత్సాహాలతో అందరినీ అలరించారు.అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ మోడల్స్ సర్టిఫికేట్లను అందజేశారు.చిన్నపిల్లల్నీ ప్రోత్సహిస్తూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిన తలిదం డ్రులను,వారిని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సచిన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జి.సరిత,ఇంచార్జీ ఎస్.కీర్తన,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువకుడి హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం రాజారం గ్రామంలో ఈనెల 9న రాత్రి అదేగ్రామానికి చెందిన గుర్రం వెంకట ప్రవీణ్ (26) హత్య ఘటన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జగిత్యాల డిఎస్పి ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన శివరాత్రి నరేష్ (35) అతని సోదరుడు శివరాత్రి భాగ్యరాజ్ (28) లు మృతుడు వెంకట ప్రవీణ్ తో భూమి తగదాలు ఉన్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ క్రమంలో నాలుగు నెలల క్రితం జరిగిన శుభకార్యంలో జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకుని కక్ష పెంచుకుని వీరిద్దరూ ప్రవీణ్ ను హతమార్చాలని నిర్ణయించుకుని, ఈనెల 9న గ్రామంలో నిర్వహించిన బలగం సినిమా ప్రదర్శన జరిగిన సమయంలో పథకం ప్రకారం గ్రామంలో బీర్లు తాగే స్థలానికి వచ్చి బండి ఎందుకు రాష్ గా నడిపి రోడ్డు దాడుతూ అగ్గి ఎందుకు రాజేసినారు అంటూ తమ వెంట తీసుకువచ్చిన కర్రలతో బీర్లతో వెంకట ప్రవీణ్ పై దాడి చేశారని దీంతో ప్రవీణ్ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే



మృతి చెందినట్లు డిఎస్పి వివరించారు. ఈ సంఘటనలో గుర్రం వెంకటేష్ అనే వ్యక్తి కూడా తలకు గాయమై కింద పడిపోయాడని డిఎస్పి తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన శివరాత్రి నరేష్ పై ఇది వరకే 12 కేసులు వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదు అయినాయని, బుధవారం వీరిని ఇంటి వద్దనే అరెస్టు చేసి వారి నుండి వెర్నా కార్ మోటార్ సైకిల్ హత్యకు ఉపయోగించిన కర్ర, బీర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ రమణ మూర్తి, మల్యాల ఎస్ఐ చిరంజీవి, ఏఎస్ఐ కృష్ణ కుమార్, హెడ్ కానిస్టేబుల్ భాష, మల్లారెడ్డి, భాస్కర్, ప్రవీణ్, రవి, కానిస్టేబుల్ మహేష్, తిరుపతి, సంపత్, తిరుపతి గౌడ్, వేణు, సౌజన్య పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుంది

### -- ప్రభుత్వ విప్

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా,



దీనికి విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ యాసంగి పంటను కేంద్ర ప్రభుత్వం కొనాలి, కానీ బిజెపి ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు. సిఎం కేసీఆర్ రైతులపై మమకారంతో పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుని మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు సంజీవ రెడ్డి, సర్పంచ్ జున్నుతుల సునీత మల్లారెడ్డి, విండో డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, సీఈవో ప్రకాష్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# హుజురా " బాద్ " షా పాడి కౌశిక్ రెడ్డి

**-- హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి వర్సెస్ ఈటల ఫిక్స్**
**-- ఎన్నికలే టార్గెట్ గా కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్....!!**
**-- కౌశిక్ రెడ్డిని సన్మానించిన జమ్మికుంట ప్రజా ప్రతినిధులు, నాయకులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురా " బాద్ " షా పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా పాడి కౌశిక్ రెడ్డిని అధిష్టానం నియమించి మరింత ప్రాధాన్యత పెంచింది. నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించిన పాడి కౌశిక్ రెడ్డిది జమ్మికుంట ప్రజా ప్రతినిధులు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, మాచనపల్లి మాజీ సర్పంచ్ మర్లపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, పాతకాల రమేష్ శాలువాలు కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ టార్గెట్ గా బిఆర్ఎస్ అధిష్టానం పావులు కదుపుతుంది. ఉప ఎన్నికల్లో



షాక్ తిన్న బిఆర్ఎస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి ముందస్తు వ్యూహం రూపొందిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గ బిఆర్ఎస్‌లో అన్ని తానై వ్యవహరిస్తున్న పాడి కౌశిక్ రెడ్డినే అధిష్టానం ఆ పార్టీ హుజురా " బాద్ " షా (ఇంచార్జ్‌గా ) బుధవారం నియమించింది. ఈటల రాజేందర్ రాజీనామాతో అనివార్యమైన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఉద్యమకారునితోనే దెబ్బతీయాలని టార్గెట్ తో ఇదే నియోజకవర్గానికి చెందిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను బరిలో దింపింది. ఈటల ఓటమి కోసం సిఎం కేసీఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులను మోహరించినప్పటికి నియోజక వర్గంలో ఓటర్ల నుంచి చేదు ఫలితమే చవి చూడాల్సి వచ్చింది. అప్పటి నుండే సాధారణ ఎన్నికల్లో విజయం సాధించడమే ఏకైక లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తుంది. ఉప ఎన్నికల్లో ఓటమి చెందిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ కె నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్‌గా కొనసాగిస్తున్నప్పటికి ప్రభుత్వ పార్టీ కార్యక్రమాన్ని కౌశిక్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల జమ్మికుంటలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజల్లో ఉంటే ఈ నియోజకవర్గంలో గులాబీ రెపరెపలాడడం ఖాయమని ఇక నుండి ప్రజలతో మమేకం కావాలని కౌశిక్ రెడ్డికి కేటిఆర్ సూచించారు. పరోక్షంగా జరగబోయే ఎన్నికల్లో హుజురాబాద్ సెగ్మెంట్ నుంచి కౌశిక్ రెడ్డి తమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తారని సంకేతాలిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వ విప్ అవకాశం కల్పించిన అధిష్టానం కౌశిక్ రెడ్డికి తాజాగా మరింత ప్రాధాన్యత పెంచి హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా నియమించారు. మరోవైపు నియోజకవర్గంలో అసమ్మతికి తావివ్వకుండా ఉండేందుకు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నామినేట్ పదవిలో నియమించి సంతృప్తి పరిచారు. వాటిలో రెండవ అధికార కేంద్రం ఉంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని ముందస్తు వ్యూహంలో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా కౌశిక్ రెడ్డిని అధిష్టానం నియమించడంతో వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయింది.

## వీణవంక బిజెపి బూత్ అధ్యక్షుని నియామకం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రం 104వ బూత్ అధ్యక్షునిగా అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి కూచనపల్లి రాకేష్ ను బుధవారం నియమించారు. గౌతం రెడ్డి రానున్న ఎన్నికల్లో పార్టీని పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. అనంతరం రాకేష్ మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి, నేతలు మోటం వెంకటేష్, దామోదర్, కంకల సంతోష్, శ్రీనివాస్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



పట్టణాలు, గ్రామాలలో ఉన్న అనేక దేవాలయాలు నిత్య దీప, దూప, పరిరక్షణ మనందరి కర్తవ్యమని ఆలయాల మనుగడకు చేయూత అందించాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పట్టణానికి చెందిన అనుమాస రాజేందర్ - రేణుక దేవి దంపతులు పట్టణంలోని, గ్రామంలోని 12 ప్రధాన దేవాలయాలకు లక్ష 55వేల రూపాయల విలువ గల 12 గొడుగులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తి, డింగరి హరికృష్ణమాచార్యుల చేతుల మీదుగా ఆలయాల కమిటీల అధ్యక్షులు, ఆలయాల పురోహితులకు గొడుగులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... గ్రామాలలో ఉన్న పురాతన దేవాలయాలను మనందరం పరిరక్షించుకోవాలని సూచించారు. అన్ని ఆలయాలకు గొడుగులు అందించిన రాజేందర్ - రేణుక దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, ప్రముఖ వ్యాపారి ముక్క శివకృష్ణ, ఆలయ కమిటి అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా, సిరిమల్లె జయేందర్ తో పాటు పలు ఆలయాలకు చెందిన పురోహితులు, పలు ఆలయాల కమిటి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప సర్పంచ్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన ఐతరవేణి రమేష్ అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబ సభ్యులను బుధవారం పలువురు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మల్యాల ఉప సర్పంచ్ పోతారాజు శ్రీనివాస్ రూ. 2వేలు కుటుంబానికి అందజేశారు. అంతేకాకుండా రాగుల భూమేష్ రూ. 5వేలు, కొంకటి సతీష్ రూ. ఒక వెయ్యి అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల గణేష్, వేముల సంతోష్, గడువు గంగాధర్, సోన్నాకుల శ్రీనివాస్, వంగల కృష్ణ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు దళిత బంధు కార్డులు అందజేసిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 21వ వార్డులో దళిత బంధు లబ్ధిదారులకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బుధవారం తన నివాసంలో దళిత బంధు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ దళితులను ధనవంతులను చేయడమే లక్ష్యంగా దళిత బంధు పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందజేసిన సిఎం కేసీఆర్ కు దళితులు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, దళిత బంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన మ్యాక లక్ష్మణ్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో వివిధ సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలు బుధవారం అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన తడగొండ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం తాటిపల్లి గ్రామంలో మృతి చెందిన బెజ్జంకి రాజాబాబు కుటుంబాన్ని కూడా పరామర్శించి వారికి కూడా బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బెజ్జంకి చిన్న దుర్గయ్య, రాజు, కాంతం రవి, కిషన్, శ్రీకాంత్, సంజీవ్, టైటాస్ లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బెజ్జం కల్పన తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి సన జవేరియా మాట్లాడుతూ... బుధవారం నుండి మే నెల 5వ తేది వరకు కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పోల్సాని రాజేశ్వర్ రావు, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఉప సర్పంచ్ వేల్పుల శ్రీకాంత్, సూపర్‌వైజర్ స్వరూప, అమరేందర్ అప్రోమెట్రిస్ట్, పవన్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆరోగ్య శాఖ సిబ్బంది, సావిత్రి, రజిత, నరేందర్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని దుబ్బమల్లన్న దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ట్రీ పార్కును మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ సందర్శించారు. వేసవి కాలంలో తీవ్రమైన ఎండల దృష్ట్యా, మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసి సంరక్షించాలని ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ను ఆదేశించారు. అదే విధంగా డంపింగ్ యార్డు వద్ద తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా డంప్ చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. పట్టణ పరిధీలో చెత్తను సేకరించుట, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డు వద్ద డంప్ చేయడంపై సానిటరీ ఇన్స్పెక్టర్ కు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. పట్టణంలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ కొత్తపల్లిలో నిర్మిస్తున్న వైకుంఠదామం అభివృద్ధి పనులను పరిశీలించారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని రైతులు విక్రయించాలి**
**- ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని జిల్లెల్ల, నేరెళ్ల, రామచంద్రాపూర్, చిన్నలింగాపూర్ గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ పడిగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్‌గౌడ్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరపాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అనంతరం కొనుగోలు సెంటర్‌కు 3 ఎకరాల స్థలాన్ని కేటాయించిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్ల మధు, మంజుల, స్రవంతి, అవినాష్‌రెడ్డి, ఆనందరావు, ఎంపిటిసిలు వెంకట్రావు, బైరినేని రాము, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు రాజిరెడ్డి, అనిల్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, రవీందర్‌రావు,



రాజయ్య మంద నారాయణ, గుర్రం భారతమ్మ, పొన్నాల బాలరాజవ్వ, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమతాలను సంప్రదాయాలను గౌరవించే ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**
**- 600 మంది నిరుపేద ముస్లింలకు దుస్తుల పంపిణీ**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :



సర్వమతాలను సమానంగా వారి సాంప్రదాయాలను గౌరవించే ఏకైక ప్రభుత్వం భారతదేశంలో తెలంగాణ ప్రభుత్వమని, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కార్యాలయం ఆవరణలో బుధవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని 600 మంది నిరుపేద ముస్లింలకు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మణరావు, మండల తహసీల్దార్ జయంతి కుమార్‌లు కలిసి రంజాన్ కానుక దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు తహసీల్దార్ జయంతి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత పేద ముస్లింలు అందరికీ రంజాన్ పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేయడం అదేవిధంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు కేవలం తెలంగాణ ప్రభుత్వమే ఇస్తుందన్నారు. అదేవిధంగా క్రైస్తవులకు క్రిస్మస్ పండగ సందర్భంగా వారికి కూడా దుస్తులు పంపిణీ చేస్తుందన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలను అన్ని మతాలను సమాన స్థాయిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో అన్ని రకాల కార్యక్రమాలు దేవాలయాల నిర్మాణాలు, ముస్లిం మైనారిటీల కోసం షాదిఖానాలు ఖబరస్థాన్లు, మజీద్‌లు, ఈద్గాలు క్రైస్తవుల కోసం ప్రార్థన మందిరాలు, అన్ని కులాల కోసం కుల సంఘ భవనాలు మంజూరు చేస్తూ సమానంగా చూసే ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలు ఖర్చుచేసి షాదిఖానా నిర్మించుకోవడం జరిగిందని మిగతా పనులు పెద్దలు శ్రద్ధ తీసుకొని రాష్ట్ర మంత్రి కేటిఆర్‌తో నిధులు మంజూరు చేయించుకుని అది పూర్తిచేయాల్సి ఉందన్నారు. దానిని ఎవరైనా శుభకార్యములకు గాని మరేమన్నా కార్యక్రమాలు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని త్వరలోనే ఇంజనీరింగ్ అధికారులను తీసుకువచ్చి పూర్తిస్థాయిలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దామన్నారు. ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రాబోవు ఎన్నికల్లో మళ్ళీ మనమందరం గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్ మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా దుస్తుల సంఖ్య పెంచాలని ఆయన కోరారు. సభలో పాల్గొన్న జడ్పీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, జడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మణరావు, సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొండాపురం బాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్, ఎంపిటిసి సభ్యులు పందిళ్ళ నాగరాణి, ఎలగందుల అనసూయ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, సింగారం ఉపసర్పంచ్ ఉస్మాన్‌బాయి, రంజాన్ మాసం గురించి మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్లిం మైనారిటీ సోదరులు ముస్లిం మహిళలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి గుట్టపైకి లిఫ్ట్‌కు కోటి రూపాయల విరాళం

వేములవాడ, ప్రభాతవార్త :



రాజన్న ఆలయ దత్తత దేవాలయమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం గుట్టపైకి లిఫ్ట్ ఏర్పాటుకు కోటి రూపాయల విరాళాన్ని ఓ భక్తుడు ప్రకటించాడు. మంచిర్యాల వాస్తవ్యులు కీర్తిశేషులు తుమికి ప్రభాకర్‌రాజు కోరిక మేరకు తన కుమారుడు హైదరాబాద్‌లో ప్రభుత్వ కళాశాల అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న తుమికి నవీన్ చందర్‌రాజు దంపతులు స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబును కలిసి నాంపల్లి గుట్టపైకి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటుకు కావాల్సిన ఆర్థిక వ్యయం కోటి రూపాయలను విరాళంగా ఇస్తామని ప్రకటించారు. నాంపల్లి గుట్ట అభివృద్ధి విటిడిఏ ద్వారా చేపట్టనున్న నేపథ్యంలో చందర్‌రాజు కోరిన లిఫ్ట్ సౌకర్యం తప్పక పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శ

**- క్షతగాత్రుడికి ఆర్థికసాయం**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన గసికంటి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. నర్సయ్య కుమారుడు మహేందర్ టిఆర్ఎస్‌లో పనిచేస్తుండగా అట్టి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, తెలంగాణ ఉద్యమకారుడు ముద్రకోళ వెంకటేశంను పరామర్శించి వైద్యం కోసం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పులి మనోహర్, గసికంటి ప్రవీణ్, మాదాసు స్వామి, గసికంటి స్వామి, గొర్రె రంజిత్, గసికంటి సంజీవ్, అరిగెల వెంకటేష్, ఆజీమ్ తదితరులు పాల్గొన్నారు.




## ముస్లింలకు అండగా ఉంటున్న కెసిఆర్ ప్రభుత్వం

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి**

మంథని - ప్రభాతవార్త



బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింలందరికి అండగా ఉంటుందని రంజాన్ పర్వదినాన వారికి అన్నివిధాలుగా సహకారం అందిస్తుందని బిఆర్ఎస్ రా ష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మంథని నియోజకవర్గంలోని కాటారంలో ఆయన 160 ముస్లిం కుటుంబాలకు ఆయన స్వంత ఖర్చులతో రంజాన్ చీరలతో పాటు చక్కర, సేమియా, ఖర్జూరాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తన వ్యక్తిగతంగా చిరుకానుక అందిస్తున్నామని అల్లా దీవెనతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. ముస్లింల ప్రార్థనలతో ముఖ్యమంత్రి కెసిఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోనిముస్లింల ఆశీర్వాదంతో కెసిఆర్ భారత దేశ ప్రధాని కావాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని మతాల వారి పండుగలను బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ముస్లింల ఆడబిడ్డలకు షాదీముబారక్ కింద రూ.1,00,116 కానుకగా అందిస్తుందని ఆయన అన్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం సబ్సీడీ రుణాలు, మైనార్టీ స్టడీ సర్కిల్స్, శిక్షణ ఉపాధి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా విద్యాపరంగా మైనార్టీలకు 160 పాఠశాలలను ఏర్పాటు చేసి మైనార్టీకు ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్పు అందిస్తుందన్నారు. అదేవిధంగా ప్రజల ఆశీర్వాదం తనపై ఉంటే ప్రజలందరికి మరింత సేవ చేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## పస్ట్ సెమిస్టర్ పలితాలల్లో జిల్లా స్థాయి ర్యాంకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



శాతవాహన యునివర్సిటి ప్రకటించిన పస్ట్ సెమిస్టర్ పలితాలలో వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చదువును ఇష్టపడి చదివితే మంచి ర్యాంకులు సాధించుకోవచ్చని అన్నారు. జిల్లా స్థాయి ర్యాంకులను ప్రతి సంవత్సరం సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులను, అధ్యాపక బృందంను ప్రిన్సిపల్ అభినందించారు.

## ప్రమాద ఘంటికలు మోగిస్తున్న వడ్ల కుప్పలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలో వరి పంటల కోతలు మొదలు కావడంతో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశుల నిలువలు పేరుకుపోయి రైతులు వడ్లను రోడ్లపై ఆరబోస్తూ కుప్పలుగా పోసి నల్లటి కవర్లు కుప్పలపై కప్పి బండరాళ్ళు పెట్టడంతో రోడ్లు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. గతంలో వాహనదారులు రాత్రివేళల్లో వడ్ల కుప్పల అగుపడక ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. మళ్ళీ ఇప్పుడు అలాంటి పరిస్థితులే కనపడుతుండడంతో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాహనాలను నడుపుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు రైతులకు వడ్లు ఆరబోసుకోవడానికి ప్రత్యామ్నాయం చూపి రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

- రైతుల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట, ప్రభాత వార్త:** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జమ్మికుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ఏడాది వానాకాలం యాసంగి సీజన్‌లో కనీస మద్దత ధరకు రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా ఉండటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగింట్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులను సకాలంలో వారి అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయమని చెప్పడంతో రైతులకు ఇబ్బంది కలగవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ 5వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిన ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు మోటర్లకు మీటర్లు పెట్టనిచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారని పేర్కొన్నారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డులో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఏసిఎస్ ఛైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కెడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు, వలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మన్లు, పిఏసిఎస్ సీఈవో రవి, సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదం కాకూడదు

తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల,చెరువుల,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పోలీసువారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు,ప్రజాప్రతినిధులు జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలి

జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేదతీరడానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు అని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు,ప్రజాప్రతినిధులు జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ప్రభుత్వ వృద్ధుల సంరక్షణ కేంద్రంలో చేర్పించవచ్చు





**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లిలో నిర్మిస్తున్న ప్రభుత్వ వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం సందర్శించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పడక గదులు, భోజనశాల, వంటగది, సరుకులు నిల్వచేసే గది, ఫిజియోథెరపి రూమ్, వస్తువులు, డాక్టర్ రూమ్ ఆటలు, పాటలు రూమ్, టీవీ రూమ్ అన్నింటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మొక్కల పెంపకం గార్డెనింగ్‌ను పరిశీలించారు. వయోవృద్ధుల సంరక్షణ కేంద్రంలోకి రావడానికి ఇష్టపడుతున్నటువంటి వయోవృద్ధులను చేర్చుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజంకు సూచించారు. చుట్టుపక్కల పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు

- డయల్ 100 కాల్‌కి తక్షణమే స్పందించి యువతి ప్రాణాలు కాపాడిన బ్లూకోట్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల ప్రాంతానికి చెందిన ఓ యువతి వివాహం జరగడం లేదని,జీవితంపై విరక్తితో మల్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకుంటున్న అని తన అన్నకు ఫోన్ కాల్ చేసి తను రైలు కింద పడి చనిపోతున్నట్లు చెప్పింది.వెంటనే యువతి అన్న 100 డయల్‌కు కాల్ చేసి విషయం తెలుపడంతో బ్లూకోట్ సిబ్బంది సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా యువతిని కాపాడిన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తక్షణమే స్పందించి యువతి ప్రాణాలు కాపాడిన బ్లూకోట్ హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, కానిస్టేబుల్ తిరుపతిలను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల పనితీరు,కేసుల దర్యాప్తు ఖచ్చితమైన విశ్లేషణ, నేరాల నివారణ,సమర్థవంతమైన విచారణ,ప్రోయాక్టివ్ పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మొదలైన రక్షణ క్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా పలు ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని నాలుగు కేటగిరీలలో పోలీస్ స్టేషన్లను ఎంపిక చేయడం జరుగుతుంది. 2023 సంవత్సరానికి గాను క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్,కేసులపై పోలీస్ అధికారుల తీసుకున్న ప్రత్యేక చొరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించిన తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లతో తుది జాబితా రూపొందించి వాటిలోంచి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా పోలీస్ శాఖ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాలలోని సారంగాపూర్ 5వ స్థానం, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ 14వ స్థానం రావడం జరిగింది. సారంగాపూర్, జగిత్యాల రూరల్ ఎస్ఐలు మనోహర్‌రావు, అనిల్‌లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస అందజేశారు.అదే విధంగా పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న సిసిటిఎన్ఎస్ 2.0 వెర్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోరుట్ల,మేడిపల్లి,జగిత్యాల రూరల్ ఎస్సైలు సతీష్,సుధర్‌రావు,అనిల్‌ను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.

# మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా మీసేవా ద్వారా ఫిర్యాదు చేయండి

- అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం చాలా సులభం
- సెకండ్ హ్యాండ్ ఫోన్‌లు కొనే ముందు సిఈఐఆర్ అప్లికేషన్‌లో ఫోన్ వివరాలను చెక్ చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** దొంగతనానికి లేదా పోయిన మొబైల్‌ను తిరిగి పొందడానికి సిఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్‌లలో సిబ్బందికి, అధికారులకు సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అప్లికేషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనానికి లేదా ఫోన్‌లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తున్నది. అయితే కొత్తగా ప్రవేశపెట్టిన సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా అట్టి ఫోన్‌లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా మీసేవా ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నెంబర్‌లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్‌యొక్క స్టేటస్ తెలుస్తుందన్నారు. సిఈఐఆర్ అప్లికేషన్ గురించి పోలీసు అధికారులు సిబ్బంది, గ్రామాల్లో పట్టణాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించినట్లు తెలిపారు.

**సిఈఐఆర్ ఎలా పనిచేస్తుంది...:** టెలికాం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సిఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ ప్రవేశపెట్టిందని దీనికోసం సంబంధిత వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టొలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి. పోయిన ఫోన్‌లోని నెంబర్‌లు, ఐఎంఈఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్ కొన్ని బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏరోజు ఎక్కడ పోయింది. రాష్ట్రం జిల్లా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటిపి కోసం మరో ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పనిచేయకుండా చేస్తుంది. ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అన్‌బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్‌పై క్లిక్ చేయాలి. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్‌బ్లాక్ అవుతుంది. ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని సిఈఐఆర్ రిజిస్టర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# మంత్రి పువ్వాడను కలిసిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఫయాజ్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌ను ఆయన జన్మదినం సందర్భంగా యైటింక్లయిన్ కాలనీకి చెందిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఫయాజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ పాలనలో తిరోగమనంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రి

**- 6నెలల నుండి శానిటేషన్ సిబ్బందికి జీతాలు కరువు**
**- ప్రభుత్వ తీరును ఎండగట్టిన కాంగ్రెస్ నాయకులు**



**మంథని - ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మంథని ప్రభుత్వ ఆసపత్రి అభివృద్ధి మాట అటుంచి తిరోగమనంలోకి పోతుందని ఇక్కడ పనిచేసే శానిటేషన్ సిబ్బందికి కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేదని రెండు సంవత్సరాల నుండి ఒక్క రూపాయికూడ మంజూరు కాలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. 2009 వరకు 50పడకల ఆసుపత్రిగా ఉన్న మంథని ప్రభుత్వ ఆసుపత్రి నేడు 25పడకల ఆసుపత్రిగా మారిందన్నారు. అదేవిదంగా నూతన భవననిర్మాణం కోసం డిఎంఎఫ్టి నిధులనుండి మంజూరైన రూ. 2.76కోట్లు నిధులు వెనక్కిపోయాయని దీనితో ఒక్క అభివృద్ధి పనికూడ ఇక్కడ జరుగలేదన్నారు. ఈ ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందికి 6నెలల నుండి జీతాలు ఇవ్వని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. మంథనిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ఇతర ప్రాంతాల కన్నా తక్కువ వేతనం ఇస్తున్నారని ఇదేంటని ప్రశ్నిసే_ మీకు దిక్కున్న చోట చెప్పుకొండని బెదిరిస్తున్నారని వారు పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆసుపత్రిని ఇటీవల సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు కేవలం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శించటానికే పరిమితమైపోయారని అభివృద్ధిగురించి ఎందుకు మాట్లడలేదని నిధులు ఎందుకు తీసుకవస్తులేరని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యేను ప్రశ్నించే హక్కు లేదన్నారు. మంథని ఆసుపత్రిలో కాంట్రాక్టర్ ఎవరో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి స్వంత ఇంటిపేరుతో బోర్డులు పెట్టుపెట్టుకోవటం విచారకరమని బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌బాబును విమర్శించటం సిగు_చేటన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్న నాయకులు అందరు శ్రీధర్‌బాబు ద్వారనే ప్రజాప్రతినిధులుగా ఎదిగి నేడు ఆయనను విమర్శించటం శోచనీయమన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియోజకవర్గంలోని ఎస్సీ,ఎస్టీ,బిసిలు, మైనార్టీల కోసం అనేక సహయ కార్యక్రమాలు చేపట్టుతున్నాడని అదేవిధంగా నిరుదో ్యగుల కోసం మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార అనేకమందికి ఉచితంగా కోచింగ్‌లు ఇప్పించటం జరిగిందన్నారు. తమ నాయకుడు మంథని ప్రాంతానికి జెఎన్‌టియు కళాశాలను తీసుకవచ్చాడని దమ్ముంటే బిఆర్ఎస్ నాయకులు భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రాంతానికి మరో కళాశాలను తీసుకరావాలన్నారు. తమ నాయకుడు శ్రీధర్‌బాబు గురించి ఆయన కుటుంబం గురించి చౌకబారు విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, ఎస్సీ సెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, బ్లాక్‌కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, మంథని మాజీ సర ంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్ పెండ్రు రమసురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జంజర్లశేఖర్, రాంరాజశేఖర్, దొరగోర్ల శ్రీనివాస్, పెంటరి రాజు, ఎరుకుల ప్రవీణ్, ముస్కుల సురేందర్‌రెడ్డి, ఆర్ల నాగరాజు, మంథని రాకేశ్, భండారి ప్రసాద్, లైశెట్టి రాజు, పార్వతి కిరణ్‌పటేల్, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

# రైతును రాజును చేయాలన్నదే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

**- సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేపట్టాలి - జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతుకు అన్నివిధాలుగా అండగా ఉంటూ వారిని రాజుగా చేయాలన్నదే కెసిఆర్ ప్రభుత్వ తపన అని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం మంథని సింగిల్‌విండో సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన ఆఖరి గింజను కూడ కొనుగోలు చేసి రైతుకు అండగా నిలుస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో ప్రతిసారి రైస్‌మిల్లర్ల, హామాలీలతో కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయని అట్టి ఇబ్బందులు ఎదురుకాకుండా రైతులు వడ్లను శుభ్రపరిచి తీసుకరావాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వడగండ్ల వర్షాలు వచ్చే అవకాశాలు ఉంటాయని అందుచేత రైతును కాపాడుకునే ప్రయత్నంలో సెంటర్ ఇంఛార్జీలు ఉండాలన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది రైతులతో సమన్వయంగా ఉండాలన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన గంగుల కమలాకర్ సివిల్‌సప్లై మంత్రిగా ఉన్నాడని ఏలాంటి సమస్య ఉన్న పరిష్కారం చేసుకోవచ్చుఅని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధును సొసైటీ చైర్మన్ కొత్తశ్రీనివాస్ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. అనంతరం



మండలంలోని ఖానాపూర్, గోపాల్‌పూర్, సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కే ంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, డైరక్టర్ గొబ్బూరి వంశీ, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్‌లు చెన్నవేన సదానందం, కెక్కెర్ల సునిత, భీముని పుష్ప, పుట్ట వెంకటమ్మ, కన్నెబోయిన పద్మ, ఎంపిటిసి సుజాత, పెండ్రి చైతన్య, సంఘం సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్‌తో పాటు డైరక్టర్లు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త :** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం లైబ్రరీ ఆడిటోరియంలో సోమవారం మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ .. మహనీయుల చరిత్రను చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి త్యాగాలే దేశానికి దిశానిర్దేశాలు చేశాయని పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాంలు చదువుకోసం చేసిన కృషి ఎనలేనిదని వారి జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా చేసుకోవాలని కోరారు. ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి మాట్లాడుతూ .. మహనీయులంతా తమ శ్రమను పెట్టుబడిగా పెట్టి దేశ చరిత్రలో నిలిచిపోఒయారని అన్ని రకాల ప్రజల మధ్య అంతరాలను తగ్గించడానికి, సామాజిక అభివృద్ధి పునాదులు వేశారని అందుకే వారు మహనీయులయ్యారని, భావితరాల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని విద్యార్థులు వారి జీవితాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శాతవాహన




విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకశాల మాట్లాడుతూ .. నేటి సమాజంలో నిమ్న కులాలతో దళిత బహుజనులలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందుతున్నాయంటే మహనీయుల కృషి వల్లనే సాధ్యమైందన్నారు. యువతరం స్పూర్తి పొందడానికి వారి రచించిన పుస్తకాలు చదివి బాధ్యతాయుతంగా మెలగాలని అన్నారు. అనంతరం బీసీసెల్ డైరెక్టర్ డాక్టర్ సరజి, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్, పరీక్షల నియంత్రణ అధికారి రంగప్రసాద్, పరీక్షల అదనపు నియంత్రణ అధికారి అబ్రోర్‌బాఖీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జాఫర్‌జరి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జయంతి, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ హరికాంత్, డీన్ ఆచార్య సుజాత, ఆచార్య పురుషోత్తం, ఆచార్య సాయిలు, వన్నాల రమేష్, హుమెర, నగర గ్రంధాలయ చైర్మన్ అనిల్‌కుమార్‌గౌడ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు యశ్వంత్‌రావు, డా.రాజు, డా.మనోహర్, మనోజ్, తిరుపతి, విజయ్‌ప్రకాష్, డా.లక్ష్మీనారాయణ, అనూష, కిరణ్, విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# తిరుగులేని రాజకీయ శక్తిగా బిఆర్ఎస్

**- ప్రతిపక్షాలకు డిపాజిట్లు కష్టమే - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రమంతటా తిరుగులేని రాజకీయ శక్తిగా బిఆర్ఎస్ ఏర్పడిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా ఇన్‌ఛార్జి, టిఎస్ఎంఎస్ఐడి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక మార్కండేయకాలనీలోని శ్రీ లక్ష్మి పంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజక వర్గ పోలింగ్ బూత్ కన్వీనర్, కో కన్వీనర్, ఇన్‌ఛార్జిల ఆత్మీయ సమ్మేళనానికి వారు మాట్లాడారు. సిఎం కెసిఆర్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రజల బిఆర్ఎస్ పాలననే మళ్లీ కోరుకుంటున్నారని, దీంతో రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా కష్టమే అన్నట్లుగా అర్థమవుతుందని తెలిపారు. ఈ నెల 25న ఎన్టీపీసీలోని లక్ష్మినర్సింహ గార్డెన్స్‌లో సుమారు 3500 మందితో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను అత్యంత ఘనంగా నిర్వహించుకోనున్నామని వారు తెలిపారు. వచ్చే నెల 3 నుంచి ప్రత్యేక కార్యాచరణతో పోలింగ్ బూత్ ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, కొమ్ము వేణుగోపాల్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, పాముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని, ఎన్‌వి.రమణారెడ్డి, మేకల సదానందం, బాలరాజ్‌కుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు, అధికార ప్రతినిధులు, పట్టణ అధ్యక్షులు, నాయకులున్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల
# ఫేర్‌వెల్ పార్టీ సంబురాలు





**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఫేర్‌వెల్ పార్టీ వేడుక సంబరాలు చీరి యో 2023 బుధవారం స్థానిక సీతారాంపూర్‌లోని శుభం గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ రూరల్ అసిస్టెంట్ కమీషనరల్ ఆఫ్ పోలీస్ టి.కరుణాకర్‌రావు ముఖ్య అతిధిగాను, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విజ్ఞాన్‌రావు విశిష్ఠ అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిధి టి.కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. అమ్మాయిలు ప్రేమకు దూరంగా ఉండాలని, ఎటువంటి ఆకర్షణలకు, ప్రలోభాలకు లోనుకాకుండా ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో తమ యొక్క ఫోటోలు, వ్యక్తిగత సమాచారం పెట్టకూడదు అని, సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కేవలం సిలబసును సకాలంలో పూర్తి చేయడమే కాకుండా అంచెలంచెలుగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు మార్కులను పంపిస్తున్నామన్నారు. కళాశాలలోని ప్రతిభగల విద్యార్థులకు గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఇన్ఫోసిస్, టిసిఎస్, గూగుల్, విప్రో వంటి ఎన్నో సంస్థలలో ప్రాంగణ నియామకాలను కల్పించామన్నారు. ఎన్ని వ్యవప్రయాసలకైనా ఓర్చి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలను ఒక అత్యుత్తమైన కళాశాలగా తీర్చి దిద్దుతామన్నారు. మీ నమ్మకం, ధైర్యం, ఓర్పు, కృషి కచ్చితంగా మిమ్మల్ని ముందుకు నడిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎసిపి టి.కరుణాకర్‌రావు, సిఐ పి.విజ్ఞాన్‌రావు, ఎస్ఐ బి.ఎల్లయ్యగౌడ్‌లను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి సన్మానించారు. విద్యార్థినుల ఆటపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**- ఇసుక అక్రమ రవాణాతో పాడు అవుతున్న రోడ్లు - వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం - ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్**



**హుజూరాబాద్, ప్రభాతవార్త ః** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర గురువారం నియోజకవర్గంలోని తనుగుల గ్రామానికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. రాత్రి అక్కడే బస చేసిన అనంతరం శుక్రవారం జమ్మికుంట, కొత్తపల్లి గ్రామాల మీదుగా యాత్ర సాగుతుందన్నారు. శనివారం కొత్తపల్లి, జమ్మికుంట పట్టణాల్లో రంజాన్ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ యాత్ర ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతామని తెలిపారు. మానేరు నుండి లారీల్లో ఇసుక అక్రమ తరలింపులో తనగుల నుండి గంగ్రపల్లి వరకు దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తు పనులకు ప్రభుత్వం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చెప్తున్నారని, రోడ్డు ఎందుకు పాడైందో ఆ విషయం గురించి మాట్లాడడం లేదని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ చేతుల మీదులుగా అందించాలని నెలల తరబడి ఆపడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇసుక అక్రమ రవాణ గురించి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఉప ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ మీటింగ్‌కు వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికి ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేసియా అందించలేదన్నారు. ఉప ఎన్నికల్లో గెలిపొందిన ఈటల రాజేందర్‌కు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులను పరామర్శించే సమయం లేదు కానీ, బిజెపి పార్టీకి చెందిన సర్పంచ్ జైలులో ఉంటే పరామర్శించే సమయం ఉందా అని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు పథకాన్ని పైలేట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని ఎంపిక చేశారని, అందులో లోటుపాట్లు, కమీషన్లు తదితర విషయాలపై ప్రశ్నిస్తామన్నారు. ఈ యాత్ర కొత్తపల్లి నుండి కమలాపూర్ మండలంలోని ఉప్పల్, ఉప్పల్ నుండి హుస్నాబాద్ నియోజకవర్గం వరకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాత్ర ఇంచార్జీ శివకుమార్, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, ఆలేటి సుశీల, టిపిసిసి మెంబర్ భగవాన్‌రెడ్డి, సీనియర్ నాయకులు దయాకర్, రమేష్, సాహెబ్ హుస్సేన్, సారంగపాణి, సదయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్**



**సైదాపూర్, ప్రభాతవార్త ః** రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రాయికల్ తండా, వెన్కెపల్లి, సోమారం, లస్మనపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. కాళేశ్వరం నీళ్ళతో బీడు బారిన భూములను పచ్చని పంట పొలాలతో నింపి సైదాపూర్ మండలాన్ని సస్యశ్యామలంగా చేసిన ఘనత కెసిఆర్‌ది అని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించడం దేశ చరిత్రలోనే తొలిసారి అని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో 28 మంది లబ్దిదారులకు రూ. 7,75,500 విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం మండల అధ్యక్షుడు సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి రావుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు కొండా గణేష్, కాయిత రాములు, రాజిరెడ్డి, పాపయ్య, ఎంపిటిసిలు సంతోష్, ఓదెలు, తహశీల్దార్ బావుసింగ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు,పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహితకు సన్మానం



**గోదావరిఖని, ప్రభాతవార్త.** దళిత రత్న అవార్డు గ్రహితలు కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, కాంపల్లి సతీష్‌లను రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, టిఎస్ఎంఎస్ఐడిసి స్టేట్ చైర్మన్, జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ బుధవారం లక్ష్మిఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమం సందర్భంగా శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత ఉద్యమాలలో కీలకంగా పని చేయడం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం వల్లనే వారికి ఈ అవార్డులు వచ్చాయని, ఈ అవార్డులు రావడం వారిలో మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. బిఆర్ఎస్ లక్ష్మినగర్ పట్టణ అధ్యక్షులు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులేందర్, కవిత సరోజిని, కృష్ణవేణి, కొమ్ము వేణు, గంగా శ్రీనివాస్, చల్ల రవీందర్ రెడ్డి, కంప్యూటర్ శ్రీనివాస్, విశాల్, కెక్కర్ల సతీష్, నాగరాజు, జాహిద్ బేగ్, కాయిత శ్రీనివాస్, ఓదిరాల రమేష్, భాను, బిక్షపతి, ప్రవీణ్, చింటూ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీగా పాడి కౌశిక్‌రెడ్డి



**హుజూరాబాద్, ప్రభాతవార్త ః** హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని నియమించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ కౌశిక్‌రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జీగా భాద్యతలను అప్పగిం చారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి**



**హుజూరాబాద్, ప్రభాతవార్త ః** రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిషలు పాటుపడే వ్యక్తి సిఎం కెసిఆర్ అని అన్నారు. రైతు బంధు, రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ శంకర్, గ్రామ సర్పంచ్ పోరెడ్డి రజిత - దయాకర్‌రెడ్డి, ఎంపిటిసి శిరీష ముకుందారెడ్డి, ప్రీతి సీడ్స్ భాస్కర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 21లోగా ఆల్ ఇండియా చెస్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** ఆల్ ఇండియా చెస్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు తమ పేరును ఏప్రిల్ 21లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. టిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి 30 వరకు తెలంగాణ గురుకులాల ఆల్ ఇండియా ఓపెన్ ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌ను హైదరాబాద్ యూసుఫ్‌గూడాలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చెస్ పోటీలలో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు 2500, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు 1500 రూపాయలు చెల్లించి వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తారని, పోటీల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థిని, విద్యార్థుల సమాచారం అందించాలని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డిఇవో తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

**- పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయిం, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్, ఓడేడు, ముత్తారం, ముత్తారం కాసర్లగడ్డలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, ఐకెపి ఆధ్వర్యంలో కేశనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసి, గ్రేడ్ ఏకు 2060 రూపాయలు, కామన్ రకానికి 2040 రూపాయల గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. రైతలు పండించిన పంటలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రైతు సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఉచిత కరెంట్, పంట సాగు పెట్టుబడి సహాయం, రైతు కుటుంబాలకు భరోసా కల్పించేలా రైతు బీమా, ఎరువుల పంపిణీ లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటను వారు అమ్ముకునే విధంగా ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పమని ఆయన అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహకులు చూసుకోవాలని కోరారు. రైతులు, హమాలీలు, నిర్వహకులు సమష్టిగా పని చేసి ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజలింగు, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, పాలక వర్గ సభ్యులు గుజ్జ గోపాల్ రావు, అల్లం నిర్మల, గిరివీరేందర్, అల్లాడి యాదగిరి రావు, కొంకటి మల్లయ్య, సర్పంచ్‌లు తుంగాని సమ్మయ్య యాదవ్, సిరికొండ బక్కారావు, గాదం స్రవంతి, ఎర్రం శారద సదానందం, సిఇఓ దాసరి ప్రసాద్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రావుల సతీష్, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేష్, ఎపిఎం పద్మ, రైతులు, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన అక్కల రజిత, అక్కపాక పోచయ్యలు అనారోగ్యంతో బాధ పడుతుండగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం వారిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాజలింగు, ఎంపిటిసి అల్లం తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొల్లంపల్లి రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల శేఖర్ తదితరులున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన చేనవేన కుమార్, ఎగుర్ల స్వప్నలు ఇటీవల అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, చెక్కులు మంజూరు అయ్యాయి. చేనవేన కుమార్‌కు 12వేల రూపాయలు, ఎగుర్ల స్వప్నకు 14వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యుఐ నాయకులు చేనవేన సాయి కుమార్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అనుముల రాజేందర్, పిల్లి కార్తీక్, ఎండి.మహమ్మద్ ఇజాజ్, కార్తీక్ తదితరులున్నారు.

## బాధితునికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దుబాసి రమేష్ తండ్రి దుబాసి రాయమల్లు బుధవారం మం ణించగా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ య్ మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## రామయ్యపల్లిలో పరామర్శ

ముత్తారం/రామగిరి, ప్రభాతవార్త.



రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన జంభోజు శంకరయ్య, అనారోగ్యంతో మరణించగా, ఆయన దశ దిన కర్మ కార్యక్రమంలో బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా పెండ్రు శ్రీనివాస్ రెడ్డి, భీమోజు శంకరయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను కూడా పరామర్శించారు. ఆయన వెంట రామగిరి మండల ఎంపిపి ఆరెల్లి దేవక్క కొంరయ్య, చారి, దుర్గం మల్లయ్య, గోలి అర్జయ్య, నవీన్, సాయి రెడ్డి, సారయ్య, మల్లేష్, శ్రీహరి, శ్రీనివాస్, సత్యనారాయణ రెడద్డి, కెకె రెడ్డి, రాజిరెడ్డి, కాటారం మండల బిఆర్ఎస్ నాయకులు దుర్గం మల్లయ్య తదితరులున్నారు.

## వ్యాపార స ముదాయాల్లో అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని వ్యాపార సముదాయాలలో అగ్ని ప్రమా దాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా బుధవారం 6వ రోజు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల ఇసన చర్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో నియంత్రణకు చేయాల్సి న కార్యచరణపై జిల్లాలోని వ్యాపార సముదాయాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పెద్దపల్లిలోని జెండా చౌరస్తా, కోఠి, పెద్ద మసీద్ కూడలిలో ఉన్న వ్యాపార సముదాయాలు, దుకాణాలలో పని చేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ఒక వేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై అవగాహన కల్పిస్తూ చైనత్య పరచడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్ని మాపకుడు ఎండిసి రాజుద్దీన్, వాహన చోధకుడు జి.శ్రీనివాస్, అగ్ని మాపకులు కె.శ్రీనివాస్, బి.శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.




## కాకతీయ హైస్కూల్‌లో అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

మంథని రూరల్ - ప్రభాతవార్త



అగ్నిమాపక వారోత్స వాల సందర్భంగా మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో ఫైర్ ఆపీసర్ సదానందం ఆధ్వర్యంలో అగ్నిమాపక యంత్రం ద్వార అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపైన విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏదైన అగ్ని ప్రమాదం జరిగినపుడు, గ్యాస్ లీక్ అయినపుడు, విద్యుత్ ప్రమాదాలు జరిగినపుడు, అయిల్ ఫైర్ అయినపుడు ఏలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఆస్థినష్టం, ప్రాణనష్టం జరుగకుండా ఏలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ అపరేటర్ మోసం రమేశ్, ఫైర్‌మెన్ ఆషీష్, నాగేం ద్ర, నాగరాజు, పాఠశాల ప్రిన్స్ పాల్ ప్రదీప్‌రెడ్డి, డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం డిఏవోను అభినందించిన ఆర్డీవో

మంథని - ప్రభాతవార్త



మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయం డిఏవో తూము రవిందర్‌ను బుధవారం ఆర్డీవో వీరబ్రహ్మాచారి అభినందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను సన్మానించారు. అదేవిధంగా మంథని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తు బదిలీపైన వెలుతున్న డిప్యూటీ ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ సర్వే రామేశ్వర గణపతి, సహాయకులు రవిశంకర్‌లను ఆర్డీవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటి తాహసీల్దార్ తిరుపతి, సీనియర్ సహాయకులు సునంద, మానస, నవీన్‌చంద్ర, జూనియర్‌సహాయకులు సాగర్, ఇ మ్రాన్, కంప్యూటర్ ఆపరేటర్లు కుమార్, సతీస్, విఆర్ఏ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు శారీరక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలి

మంథని - ప్రభాతవార్త

బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యం పట్ల పూర్తిస్తాయిలో అవగాహన పెంచుకోవాలని మంథని జడ్పీటీస తగరం సుమలత శంకర్‌లాల్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని జిల్లాపరిషత్తు బాలికల హైస్కూల్‌లో ఆచార్య పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు మానసికంగా ఏలాంటి ఒత్తిడి లేకుండా శారీరకంగా పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. బాలికల రుతుక్రమం ద్వార ఎదు రైయ్యే పలు సమస్యలను పరిష్కారాలతో సామాజిక చైతన్యం కల్పించటం బాగుందన్నారు. బాలికలు ఆరోగ్యకరంగా ఉండటానికి వ్యాయామం కూడ తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు నాప్‌కిన్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, మున్సి పల్ కమీషనర్ శారద, ఆచార్య ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ జువ్వాజి రాజేశ్, ఖాజాఅలీమెద్దీన్, కొమిరిశెట్టి రమేశ్, లత, శ్రీదేవి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గర్రెపల్లి స్వరూప, ఉపాధ్యాయులు స్వరూప, అరుణ, వరలక్ష్మి, బాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# చంపుడే తెలియని మాకు.. సంతాప సభలు పెట్టడం ఆసలే తెలియదు

- 2018లో సంతాప సభలతో సానుభూతి పొందింది ఎవరో రామగుండం ప్రజలకు తెలుసు
- సిఎల్‌పి నేత బట్టి విక్రమార్కను సిఎం కెసిఆర్ ప్రశంసిస్తే రామగుండం ఎమ్మెల్యే చందర్ విమర్శించడం దురదృష్టకరం
- మహాకూటమితో కూడా డిపాజిట్ కోల్పోయిన చందర్‌కు డిపాజిట్ మాట ఎత్తే అర్హత లేదు
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గాలి తీసిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహాంకాళి స్వామి, నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

చంపుడు తెలియని మాకు సంతాప సభలు పెట్టడం పూర్తిగా తెలియదని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేటర్, రామగుండం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి అన్నారు. మంగళవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలకు ప్రతి సమాధానం ఘాటుగా ఇచ్చారు. చంపుట తెలియని మాకు సంతాప సభలు పెట్టడం ఎలా తెలుస్తాయని, ఆయన బదులుగా సమాధానం ఇచ్చారు. అయితే 2018వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల సందర్భంలో సంతాప సభలు నిర్వహించి అమాయక మహిళల సానుభూతి పొందింది ఎవరనేది మాత్రం రామగుండం ప్రజలందరికీ బాగా తెలుసునని మహాంకాళి స్వామి అన్నారు. రాజకీయాలలో ఈ సానుభూతి విజన్‌తో గట్టు ఎక్కువింది ఎవరనేది ప్రజలకు ఆయన నిలువెత్తు సాక్ష్యం అని ఆయన ఉదహరించారు. 2018 ఎన్నికలలో సంతాప సభలు పెట్టి బొగ్గు బాయిల మీద గేట్ మీటింగ్‌లు పెట్టి దొంగ ఏడుపులు ఎడ్చి కార్మిక వాడలలో సంతాప సభలు, సమావేశాలు పెట్టి ప్రజలను ఎన్ని రకాల మాయ చేయాలో అన్ని రకాల మాయలు చేసి అమాయకులైన మహిళల సానుభూతి పొందింది ఎవరు అని ఆయన ఎదురు ప్రశ్నలు వేశారు.



### బట్టి విక్రమార్క పాదయాత్రపై అవాకులు చెవాకులా ?

ఇక ఆయన ప్రధాన ఆరోపణలలో రెండవది కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలు క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు, ఉద్యమ స్ఫూర్తితో అనేక సంవత్సరాల సీనియర్ శాసన సభ్యులు, దళిత నాయకులు, దళితుల ఆశా జ్యోతి బట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి బడుగు, బలహీన వర్గాల నాయకులు పాదయాత్ర చేపట్టి గత 35 రోజులుగా పాదయాత్ర చేస్తుంటే ఆయన పాదయాత్రపై మాట్లాడే అర్హత నీకు ఉందా అని మహాంకాళి స్వామి కోరుకంటి చందర్‌ను నిలదీశారు. ఒక ఎమ్మెల్యే పదవీని గౌరవిస్తున్నామని ఆయన అన్నారు. బట్టి విక్రమార్క లాంటి నాయకుల స్పందన, వారి మాట తీరు చూసి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయనను ఆహ్వానించి దళితుల పట్ల ఆయన స్పందించిన పద్ధతిని చూసి బట్టి విక్రమార్కను కెసిఆర్ లాంటి నాయకులు ప్రశంసలు చెపితే నీవు బట్టి విక్రమార్క పాదయాత్ర పట్ల చవకబారు మాటలు మాట్లాడటం ఒక దురదృష్టకరమని మహాంకాళి స్వామి అభిప్రాయ పడ్డారు.

### అభివృద్ధిపై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్

ఇక రామగుండం ఎమ్మెల్యేగా ఎన్నికైన నాలుగు సంవత్సరాల కాలంలో ఏమి అభివృద్ధి చేశావో ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరబోయిన రవి కుమార్ డిమాండ్ చేశారు. లేదా బహిరంగ విచారణకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. అధికారంలో ఉన్నామని అమాయక యువకులపై పోలీసు కేసులు పెట్టడం పెద్ద సమస్యనా అని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని కాదని, ఏ రాజకీయ పార్టీ ఏమీ అభివృద్ధి చేసిందో ఒక సారి బహిరంగ విచారణలో తేల్చాలని కాంగ్రెస్ నాయకులు సవాలు చేశారు. సమయం ఎప్పుడు ఎక్కడైనా తాము సిద్ధంగా ఉన్నామని వారు ప్రకటించారు. సమావేశంలో మున్సిపల్ కార్పొరేటర్లు ముస్తాఫా, నాయకులు బొమ్మక రాజేష్, గట్ల రమేష్, యుగంధర్, తిప్పారపు శ్రీనివాస్, దూలికట్ట సతీష్, నజీమొద్దిన్, ఎంచర్ల మహేష్ తదితరులున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**-అభినందించిన కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందు శ్రీనివాస్**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

శాతవాహన యునివర్సిటి ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో పట్టణానికి చెందిన జ్ఞానోదయ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా బిఎస్సి బిజడ్‌సిలో సనా ఫిర్దోజ్-9.28 ఎస్‌జిపిఎ, బిఎస్సి ఎంపిసిఎస్‌లో అందె శ్రీజ-9.12ఎస్‌జిపిఎ, బిఎస్సి ఎంజడ్‌సిలో కె.రాజభవాని - 8.93 ఎస్‌జిపిఎ, బిఎస్సి ఎంసిసిఎస్‌లో బడె సంధ్య - 8.99 ఎస్‌జిపిఎ, బి.కాం(సిఎ)లో యుగేంధర్ - 9.03 ఎస్‌జిపిఎ మార్కులు సాధించి యూనివర్సిటి స్థాయి ఫలితాలు సాధించగా కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, డైరెక్టర్‌లు అభినందించారు. కళాశాలలో అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదైందని, ఎంసిసిఎస్ విభాగంలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇట్టి ఫలితాలు విద్యార్థుల క్రమశిక్షణ, శ్రమ, అధ్యాపకుల అంకితభావం, నైపుణ్యం వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభకనబరిచి నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్, సంతూర్ స్కాలర్‌షిప్‌లకు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు

**-మున్సిపల్ కమీషనర్**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు హోటళ్ళు, కూరగాయల మార్కెట్‌లో, కిరాణ షాపుల్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి కమీషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలువురి నుండి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే జరిమానా విధించబడునని తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి జ్యూట్ బా ్యగ్‌లు వాడాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది రత్నాకర్, ముజిబ్, తదితరులు పాల్గొన్నారు.

## కవికి ఘన సన్మానం



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ సూర్యోదయ హై స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్ కవి జక్కని గంగాధర్ రచించిన బొమ్మల కొలువు(పద్య శతకం) బుధవారం పుస్తక ఆవిష్కరించారు. అనంతరం కవి గంగాధర్‌ను పాఠశాల యాజమాన్యం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతుల రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ విజయకుమారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

రైతు శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారాని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, తండా గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెలే ్య మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారాని తెలిపారు. రైతు సంక్షేమం దృష్ట్యా దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బంధు, రైతు భీమా పథకం వంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకు సిఎం కెసిఆర్ అండగా నిలిచారాన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ వినోద్‌కుమార్, ఎంపిపి మారు సాయిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ నవీన్‌రెడ్డి, రైతు అధ్యక్షుడు రాంరెడ్డి, సర్పంచ్‌లు చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, జరుపుల శ్రీనివాస్, జరుపుల బుజ్జి గోవింద్, ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్, ఎంపిటిసిలు తుమ్మల పుష్పరాజరెడ్డి, ఎస్ఎంసి చైర్మెన్ దుద్దుల తిరుపతి, టిఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన ఉదగిరి రాజేంధర్, పెంట రవి, కొత్తూరి సంతోష్‌లు మెట్‌పల్లి టిఆర్ఎస్ కార్యాలయంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా డా.సంజయ్ వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా.సంజయ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిపో మేనేజర్

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి డిపో మేనేజర్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వేదావతి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మార్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బస్సులను సమయానుసారం నడుపుతూ ప్రజలకు మెరుగైన ప్రయాణ సేవలను అందించాలని డిపో మేనేజర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్.. చందరే..

**- కోరుకంటికి టికెట్ ఇస్తే బిఆర్ఎస్ పని అంతే సంగతులు -తేల్చి చెప్పిన ఆ ఐదుగురు - తమలో ఎవరికి టికెట్ ఇచ్చిన కలిసి పని చేస్తాం**

**- బిఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం - జిల్లా ఇన్‌ఛార్జి ఎదుట ఐక్యత రాగం వినిపించిన నఆశావాహులు**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులను తెలుసుకొని అధిష్టానానికి నివేదిక ఇవ్వడానికి బుధవారం రామగుండంకు వచ్చిన పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆశావహులతో సమావేశమయ్యారు. రామగుండం నియోజక వర్గంలో నెలకొన్న పరిస్థితులపై బిఆర్ఎస్ అధిష్టానం సంపూర్ణంగా తెలుసుకోవడానికి జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు. పార్టీలో నెలకొన్ని అసమ్మతి, బిఆర్ఎస్ పార్టీ తరుపున టికెట్ ఆశిస్తోన్న వారి విషయాలను తెలుసుకొని నివేదించే క్రమంలో ఆయన ఎన్టీపీసీ విఐపి గెస్ట్‌హౌస్‌లో ఆశావహులతో సమావేశమయ్యారు. రామగుండం నుంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తోన్న సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణలతో ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆశావహులుమాట్లాడుతూ రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి దయనీయంగా ఉందని, అవినీతి, అక్రమాల కారణంగా ఈ సెగ్మెంట్‌లో బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిందని, పరిస్థితి ఇలాగే ఉంటే ఓటమి తప్పదని నాయకులు విశ్లేషిస్తూ ఇన్‌ఛార్జికి వివరించారు. రామగుండం సెగ్మెంట్‌లో జరిగే కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు స్వంత కార్యక్రమాల మాదిరిగా మారిపోయాయని, తనకు పడని వారిని పక్కన బెట్టడం, వారిపై కక్ష్య సాధింపు చర్యలకు పూనుకోవడం, పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమాల్లో మమ్ములను పాల్గొననీయకుండా అడ్డుకోవడం చేస్తున్నాడని వారు ఫిర్యాదు చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల దంగా వ్యవహారంతో బిఆర్ఎస్‌పార్టీ పరిస్థితి ఘోరంగా ఉందని, దీనికి తోడుగా అనేక అక్రమ వ్యవహారాలతో పార్టీకి నష్టం కలుగుతోందని అన్నారు. పాలకుర్తి జడ్పిటిసిగా ఉన్న కందుల సంధ్యారాణి ఒకటే పార్టీలో ఉంటూ తనను జడ్పిటిసిగా ఓడించడానికి ఎమ్మెల్యే ప్రయత్నించడాని ఇన్‌ఛార్జికి తన గోడు వెల్లబోసుకున్నారు. సీనియర్ నాయకుడిగా ఉన్న తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోన్న ఎమ్మెల్యే చందర్ గతంలో తాను రామగుండం మున్సిపల్ బరిలో నిలుస్తానని భావించి తన డివిజన్‌ను 5 ముక్కలుగా చేశాడని, రిజర్వేషన్లలో మహిళకు కేటాయించడంతో తన భార్య గెలువు సాధించిందని, పార్టీలో కొనసాగుతున్న తనను కాదని డిప్యూటీ మేయర్ పదవీని వేరే వారికి అంటగట్టారని పాతపల్లి ఎల్లయ్య యాదవ్ వాపోయినట్లు తెలుస్తోంది. రామగుండం నగర పాలక సంస్థకు మేయర్‌గా ఆంధ్ర ప్రాంతానికి చెందిన డాక్టర్ అనిల్ కుమార్‌ను నియమించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించాడని, దీనికి గాను భారీగా నజరానాలు ముట్టినట్లు పాతపల్లి ఎల్లయ్యతోపాటు మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ వెల్లడించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పాత్ర గణనీయమైందని, సకల జనుల సమ్మెతో సింగరేణిని స్తంభింపజేసిన ఘనత తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికే దక్కుతోందని, తెలంగాణ సాధన కోసం ఎంతగానో కృషి చేసిన తమను కనీసం కార్యక్రమాలు సైతం పిలవకుండా ఎమ్మెల్యే చందర్ వ్యవహరిస్తున్నాడని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ఫిర్యాదు చేశారు. ఆయన ఉద్యమకారుడిగా చెప్పుకుంటే అభ్యంతరం లేదు కానీ, మమ్ములను తక్కువ చేయడం సరైంది కాదని, తాము రామగుండం నుంచి టికెట్ ఆశించడంలో ఎలాంటి తప్పు లేదని వారు స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహిస్తోన్న కార్యక్రమాల్లో, ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మమ్ములను భాగస్వామ్యం చేయడం లేదని, పార్టీకి మేమే దూరంగా ఉన్నట్లుగా ఆయన ప్రచారం చేస్తున్నాడని వారు ఇన్‌ఛార్జి ఎదుట స్పష్టం చేశారు. తాము బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరం ఐక్యంగా ముందుకు సాగుతామని, రామగుండంలో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో అధిష్టానం ఆలోచన చేయకుండా కోరుకంటి చందర్‌కే టికెట్ ఇస్తే మాత్రం ఇక్కడ పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని, పార్టీని కాపాడుకోవడానికి, మరింతగా బలోపేతం చేయడానికి కోరుకంటికి టికెట్ ఇవ్వకుండా ఆశావహులుగా ఉన్న మా ఐదుగురిలో ఎవరికి టికెట్ ఇచ్చిన కలిసి పని చేస్తామని, బిఆర్ఎస్ పార్టీని రామగుండంలో భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు. ఆశావహులుగా ఉన్న ఐదుగురితో చర్చించిన ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ వారితో విడివిడిగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు వారు తెలియజేసిన అభిప్రాయాలను పార్టీ అధిష్టానం దృష్టికి పూసగుచ్చినట్లుగా తెలియజేస్తారని నాయకులతో చెప్పినట్లు తెలుస్తోంది.

## అంతిమ యాత్రలో పాల్గొన్న జడ్పి చైర్మన్



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దుబాసి రమేష్ తండ్రి దుబాసి రాయమల్లు బుధవారం మరణించగా, ఆయన అంతిమ యాత్రలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని, పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన ఎండి.అతియా, బిరుదు ప్రభాకర్, కుక్కల రాజయ్యల కుటుంబాలను పరామర్శించారు. అలాగే కేశనపల్లి గ్రామంలో గొట్టెముక్కల రాజిరెడ్డి ఇటీవల మరణించగా, ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామంలో పెంద్రు శ్రీనివాస్ రెడ్డి, బీమోజు శంకరయ్యలు ఇటీవల మరణించగా, వారిచిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజలింగు, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, పాలక వర్గ సభ్యులు గుజ్జ గోపాల్ రావు, అల్లం నిర్మల, గిరివీరేందర్, అల్లాడి యాదగిరి రావు, కొంకటి మల్లయ్య, సర్పంచ్‌లు తుంగాని సమ్మయ్య యాదవ్, సిరికొండ బక్కారావు, గాదం స్రవంతి, ఎర్రం శారద సదానందం, సిఇఓ దాసరి ప్రసాద్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రావుల సతీష్, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేష్, ఎపిఎం పద్మ, రైతులు, తదితరులున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజలింగు, ఎంపిటిసి అల్లం తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొల్లంపల్లి రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల శేఖర్ తదితరులున్నారు.

## పోతారంలో హోమియోపతి హెల్త్ క్యాంప్



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో హోమియోపతి వైద్యురాలు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం హోమియోపతి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొని, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, పంచాయతీ కార్యదర్శి జీవన్ ప్రసాద్, వార్డు సభ్యులు బండ కోమల రమేష్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## రాములోరిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామిని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, పూజారులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.భగవాన్‌రెడ్డి, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత, వ్యవసాయ సహాయక సంచాలకులు జి.సునీత, తహసీల్దార్ మాధవి, మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత, ఎస్ఐ తోట తిరుపతి,

## యువత సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**



**మంథని రూరల్ - ప్రభాతవార్త**

యువత సమాజానికి మార్గదర్శకులుగా ఉండేవిధంగా మంచి మార్గాలను ఎంచుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం మండలంలోని గద్దలపల్లి, బిట్టుపల్లి గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఎంపిటిసి కప్ పేరుతో నిర్వహించి క్రికెట్ టోర్నమెంటు విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ యువత వేసవికాలంలో సెల్‌ఫోన్లకు పరిమితం కావద్దని ఫోన్‌ద్వార మంచి చెడు రెండు ఉంటాయని యువత కేవలం మంచి మార్గంలోనే పయనించాలన్నారు. ఇలాంటి గ్రామీణ క్రీడలతో స్నేహాభావం పెరుగుతుందన్నారు. ఒక గ్రామపంచాయితీ రెండు గ్రామ పంచాయతీలుగా విడిపోయి రెండుకలసి క్రికెట్‌టోర్నమెంటు నిర్వహించుకోవటం సంతోషకరమన్నారు. గ్రామాల అభివృద్ధికి యువత సహాకారం అందించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అందరు కలిసిమెలసి ఇలాంటీ గ్రామీణ క్రీడలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిటిసి తొంబురపు సుజాత తిరుపతి, సర్పంచ్‌లు బుద్దార్థి రవి, పోగుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికీ బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**ముస్లీం సోదరులకు గిఫ్ట్ బ్యాగులు పంపిణీ**

**ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి**



**పెగడపల్లి, ప్రభాతవార్త :**

అన్ని వర్గాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ముస్లీం సోదరులకు ప్రభుత్వం అందిస్తున్న గిఫ్ట్ బ్యాగులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని మతాల, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమతి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, మండల కోఅప్షన్ సభ్యులు రహీం, తహసీల్దార్ క్రిష్ణ చైతన్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు షేక్ షఖీల్, మాజీ కో అప్షన్ సభ్యులు జానీ పాష, ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షులు బొమ్మెన స్వామి, నాయకులు ఇరుగురాల అజేయ్, మడిగల తిరుపతి, సంజీవరెడ్డి, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు స్నేహపూర్వక భావాన్ని పెంపొందిస్తాయి

### మాజీ ఎంపి మధుయాష్కీ,పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఇఫ్తార్ విందులు స్నేహపూర్వక భావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఎంపి మధుయాష్కీ,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.బుధవారం జగిత్యాల పట్టణంలోని రూబీగార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు కఠోర ఉపవాస దీక్షలు ఉంటారని,అల్లా దయతో దేశ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మైనార్టీల సంక్షేమానికి 12 శాతం నిధులు కేటాయింయి మైనార్టీల అబివృద్ధికి కృషి చేస్తామన్నారు.మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొని,సంక్షేమాన్ని మాత్రం గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజోద్దిన్ మన్సూర్,పిసిసి సభ్యులు గిరినాగభూషణం,పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్,ఎన్ఆర్ఎస్ఐ సెల్ నాయకులు షేక్ చాంప్పాష,నాయకులు కొత్త మోహన్,బారీ,ముకస్సర్ అలీనేహాల్,షకీల్ పట్వారీ,అజహర్,మునీరొద్దిన్,మున్నా,కమల్,నదీమ్,అర్బాబ్,అతాఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే సుంకె



*గంగాధర ప్రభాతవార్త:*

గంగాధర మండలానికి వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ మేరకు గ్రామాలలోని 27 మంది లబ్దిదారులకు 10,10,100/-రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఆపదలో ఉన్నవారికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఓట్లు దండుకోవడానికే బిజెపి అయుష్మాన్ భారత్ అస్త్రం

### గూగుల్ తెరిస్తే బాగోతం బట్టబయలు

### బిజెపి ఎత్తుగడలేనని విమర్శించిన బిఆర్ఎస్ నాయకులు

*మల్యాల, ప్రభాత వార్త:*

బిజెపి ఎలాగైనా తెలంగాణలో పాగా వేయడానికి ఎటువంటి ప్రయోజనం లేని ఆయుష్మాన్ భారత్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మల్యాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం మల్యాల జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు ఆగంతం వంశీధర్ లు విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అబద్ధపు ప్రచారాలతో అడ్డదారిలో తెలంగాణలో అధికారంకు రావాలని బిజెపి కుటిల ప్రయత్నం చేస్తుందని ఇందులో భాగంగానే ఓట్లు దండుకోవడానికి ఆయుష్మాన్ భారత్ తెర లేపరని వారు విమర్శించారు. ఈ పథకం పేరుతోఅమాయక ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, అధికారం కోసం అర్భాటాలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఆయుష్మాన్ భారత్ పై గూగుల్ లోకి వెళితే వాస్తవాలు తెలుస్తున్నాయని ఈ సందర్భంగా జడ్‌పిటిసి రామ్‌మోహన్ రావు సెల్‌ఫోన్ లో గూగుల్ సమాచారాన్ని ప్రదర్శించారు. గూగుల్ సమాచారం మేరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గ



దర్శకాల ప్రకారం లబ్ధిదారునికి బైక్, ఆర్సీసి స్లాబ్ వ్యవసాయ భూమి, ఇంట్లో రిఫ్రిజిరేటర్, ల్యాండ్ ఫోన్ ఉంటే అనర్హులేనని, కుటుంబంలో ఒకరు నెలకు 10వేలకు మించి సంపాందించినా ఆయుష్మాన్ భారత్ వర్తించదని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల పేరిట ప్రజలను దృష్టి మళ్ళించి ఓట్లు దండుకోవడానికి చేస్తున్న పన్నాగమని వారు విమర్శించారు. అధికారంలోకి రావడానికి తెలంగాణలో జరుగుతున్న కుటిల యత్నాలు ప్రజలు గమనిస్తున్నారని వారు పేర్కొన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుర్రం పంపిణీ రెండో విడతలో సంబంధిత అధికారులు ఎలాంటి అవకతవకలు జరగకుండా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ సూచనల మేరకు అధికారులు నిబంధనలు పాటిస్తూ పంపిణీ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మంద మకరంద్,పశువైద్య,సంవర్ధకశాఖ జిల్లా అధికారులు,వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల బివైనగర్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో బిజెపి కో హటావో దేశ్ కో బచావో ఇంటింటికి సిపిఐ బహిరంగ సభ పోస్టర్‌ను సిపిఐ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల మల్లేశంలు మాట్లాడుతూ 21వ తేదీ ఐదు గంటలకు సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్ కట్ట మైసమ్మ దగ్గర జరిగే బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టడం తప్ప దేశ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ఆదాని, అంబానీలను 13 లక్షల కోట్లకు ఎదిగించడంలో మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎల్ఐసి, విశాఖ ఉక్కు, బయ్యారం, సింగరేణి బొగ్గు గనులను ఆదానీలకు మోడీ ప్రభుత్వం కట్టబెట్టిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎఇన్నకల్లో లక్షల కోట్లు ఇచ్చిన కార్పోరేట్ శక్తులకే భారతదేశంలోని వనరులన్నింటిని గంపగుత్తగా అమ్మడానికే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి నిధులు కేటాయించక, ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కుతుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలకు తెలియజెప్పడానికి ఇంటింటికి సిపిఐ పేరున తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నదన్నారు. ఈ నె ల 21వ తేదీన 12 గంటలకు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్వగ్రామమైన గాలిపెల్లి గ్రామానికి సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి సారధ్యం వహిస్తున్న ప్రజాచైతన్య యాత్ర వస్తుందని తెలిపారు. ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, తంగళపల్లి మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల మల్లేశం, జిల్లా నాయకులు సోమ నాగరాజు, నారాయణ, చంద్రమౌళి, రాజశేఖర్, బాలమల్లు, గంగమని, సుజాత, సౌజన్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు టోపీలు పంపిణీ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



హమాలీ కార్మికులకు టోపీలను బుధవారం తెలంగాణ మానకొండూరు నియోజకవర్గ కన్వీనర్ పోలు రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలు రాము మాట్లాడుతూ... ఏప్రిల్ నెల తొలివారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు అని మధ్యాహ్నం వేళల్లో వడగాల్పులు, భగభగ మండుతున్న ఎండల్ని చూసి ప్రజలు ఇళ్ళల్లోంచి బయటికి వచ్చేందుకే భయపడుతున్నారు. ఈ వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒక డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యిదని, ఇంత తీవ్రమైన ఎండలో కూడా రైతు తీసుకొచ్చిన వడ్లను జోకుతున్న హమాలీలకు తన వంతు సహాయంగా హమాలీ కార్మికులకు ఎండ నుంచి ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బల్మూరి వెంకట్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన నరిగే అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ మృతుని కుటుంబానికి రూ. 5వేల రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మాజీ పట్టణ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్, మడిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పాలకవర్గానికి సన్మానం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీల సుపరిపాలన రాష్ట్రస్థాయి అవార్డు వచ్చినందుకు గాను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం తిమ్మాపూర్ మండల గౌరవ అధ్యక్షులు సంఘం తిమ్మాపూర్ మండల గౌరవ అధ్యక్షులు బొర్ర రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నగునూర్ వంశీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ దుండ్ర నీలమ్మ రాజయ్య పాలకవర్గాన్ని, గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు దుండ్ర రాజయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతురాజుల దేవేందర్, మండల యూత్ అధ్యక్షులు మాచన రాజేందర్, రైతు సమన్వయ సమితి ఎడ్ల బు చ్చిరెడ్డి, నగునూరి బాబు, రాజు, మాతంగి రాజు, అంజయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రజకుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభ్యున్నతికి కృషి చేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని మడెలయ్య గుడిలో పూజ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం రజకుల సంఘం నాయకులు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారిస్తానని అన్నారు. భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులను కేటాయిస్తానని వారికి హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి వర్తించే సంక్షేమ పథకాలను రజకులకు కూడా వర్తించేలా శాసనసభలో మాట్లాడుతానని అన్నారు. కుడి చెరువులోనికి డి 87 ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తానని తెలిపి అప్పటికప్పుడే ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడారు. బిసి కార్పొరేషన్ ద్వారా అందించేటువంటి సంక్షేమ పథకాలు రజకులు కూడా వినియోగించుకోవాలని సూచించారు. 55 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని పలువురు రజకులు ఎమ్మెల్యేదృష్టికి తీసుకురాగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కౌన్సిలర్లు మాదూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ శాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్‌రెడ్డి, పట్టణ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షఫిక్ రహ్మాన్‌పాషా, రజక సంఘం నాయకులు చీకటి కుమారస్వామి, మావురం రాములు, నిజానపురం చందు, పొన్నాల రాజు, పొన్నాల చంద్రయ్య, మావురం భూమయ్య, నిజానపురం శంకరయ్య, నిజానపురంరాజేశం, చీకట్ల లచ్చయ్య, చీకటి మొండయ్య, పొన్నాల కొమురయ్య, పొన్నాల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనానికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన నాయిణి బ్రహ్మణ కులస్తులకు చొప్పదండిశాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారి కుల సంఘ భవన నిర్మాణమునకు ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, నాయకులు రాపెల్లి ఐలయ్య, సిపెల్లి గంగయ్య, నాయిణిబ్రహ్మణ సంఘ అద్యక్షులు ఒల్లాజి గంగయ్య, ఉపాధ్యాక్షులు గర్షకుర్తి కనుకయ్య, ప్రధాన కార్యదర్శి ఒల్లాజి వెంకటస్వామి, గౌరవ అద్యక్షులు గర్షకుర్తి నర్సయ్య, కోశాధికారి గర్షకుర్తి రాజయ్య, సలహాదారులు గర్షకుర్తి చంద్రయ్య, మాదాసు అంజయ్య, గర్షకుర్తి లచ్చయ్య, గర్షకుర్తి రాజు, స్వామి, గర్షకుర్తి



రాజ్‌కుమార్, ఒల్లా సంతోష్, పసునూటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సోదరబావానికి ప్రతిక రంజన్ పర్వదినం

## - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

రంజాన్ పర్వదిన హిందూ ముస్లీంల సోదర బావానికి ప్రతికగా నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. మనదేశం అన్ని మతాల సమ్మేళనమని అన్నారు. కులమతాల బేదాలు లేకుండా మనందరం కలిసిమెలిసి ఉండాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ముస్లింలకు సముచిత గుర్తింపునిచ్చిందని అన్నారు. వారి అభ్యున్నతికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత, సింగిల్‌విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, ఆర్నకొండ సింగిల్‌విండో చైర్మెన్ మినుపాల తిరుపతిరావు, కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్,సర్పంచ్‌లు కొత్తపల్లి రామకృష్ణ, లింగంపల్లి లావణ్య, దామేర విద్యాసాగర్ రెడ్డి, ఎంపిటిసిలు, గొల్ల సునంద గట్టయ్య, కట్టెకొల తార లక్ష్మణ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్



చీకట్ల రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి షఫిక్ రహ్మాన్‌పాషా, నాయకులు లోక రాజేశ్వర్ రెడ్డి, దండెక్రిష్ణ, ఎండి జహీరోద్దిన్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొత్తగంగారెడ్డి, కొత్తూరి నరేష్, యశోద రాజయ్య, ముద్దం కుమార్, అబిద్ ఆలీ, జలీల్, ఎండి నాసర్, నభీ, ఎండి నజీర్, అజీమ్, షాదుల్ల ఖాజమీయా, ఎండి ఖరీమ్, తదితరులు పాల్గొన్నారు.

# పతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

గంగాధర ప్రభాతవార్త:

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈమేరకు మండల పరిధిలోని బూర్గుపల్లి, కోట్ల నర్సింహులపల్లి, లక్ష్మిదేవిపల్లి, గంగాధర మార్కెట్, గంగాధర గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కాళేశ్వరం జలాలతో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు. చొప్పదండి నియోజక వర్గ మెట్ట ప్రాంతం తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి నుంచి వరి సాగు చేసే స్థితికి చేరడం జరిగిందని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అధికారులు సూచించిన విధంగా తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. దళారులకు పంటను అమ్మకూడదని, మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ పుల్కం నర్సయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, సింగిల్ విండో



చైర్మెన్ దూలం బాలాగౌడ్, నవీన్‌రావు, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు రాజగోపాల్‌రెడ్డి, తూము మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ ప్యాకెట్ల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని బస్టాండ్ వద్ద మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. ఈ మేరకు పట్టణానికి చెందిన కొల్లూరి ఆంజనేయులు మనుమరాలు సన్విత జన్మదినం సందర్బంగా లయన్స్ క్లబ్ఆద్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. ప్రయాణీకులకు పట్టణ ప్రజలకు సుమారుగా 100కుపైగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. మండుతున్న ఎండలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేయడంతో పలువురు ప్రయాణీకులు దహార్తిని తీర్చుకుని నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ఆఫ్ చొప్పదండి అద్యక్షులునలుమాచు సుధాకర్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్, సభ్యులు కొల్లూరి ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపూర్‌లో కంటివెలుగు ప్రారంభం



గంగాధర ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పంజాల లక్ష్మి ఆద్వర్యంలోగ్రామ పంచాయితి ఆవరణలో బుధవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చెపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాండ్ల మహేష్, విడిసి చైర్మెన్ పంజాల ఆంజనేయులు, కార్యదర్శి ఆమీర్, డాక్టర్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మెడికల్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా హామీ ఏమైనట్లు...

రామడుగు ప్రభాతవార్త:



ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు మృతి చెందిన గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అందిస్తామన్న ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఏమైనట్లు అని గల్ఫ్ కార్మికుల జేఏసి రాష్ట్ర కార్యదర్శి బిఎస్పీ పార్టీ మండల అద్యక్షురాలు బూత్కురి కాంతా ప్రశ్నించారు. గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పి మాట తప్పినందుకు నిరసనగా ఇక నుంచిగల్ఫ్ కార్మికులు ఎవరైనా మృతి చెందితే అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ఇంటిముందు గల్ఫ్ నుంచి వచ్చిన శవ పెటికలను ఉంచుతామని బూత్కుఇ కాంతా హెచ్చరించారు. ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెలిచాల గ్రామానికి చెందిన నాగసముద్రాల శ్రీనివాస్ మృతి చెందగా ఆయన అంత్యక్రియలు బుధవారం గ్రామంలో జరిగాయి. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు బూత్కూరి కాంతా ప్రగాడ సంతాపాన్ని తెలిపి, శ్రీనివాస్‌కు నివాళులు అర్పించారు. ప్రతి గల్ఫ్ కార్మికుడు ప్రవాసి భారతీయ బీమా యోజన ప్రమాద బీమా తీసుకుని 325 రూపాయలు చెల్లిస్తే రెండు సంవత్సరాలు అమలులో ఉండి 10 లక్షల రూపాయల బీమా పాలసీ పొందవచ్చని తెలిపారు. ఆమే వెంట మండల ప్రధాన కార్యదర్శి నూనె సత్యం, మానుపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ఎగురవేయాలి

- 25న నియోజకవర్గాల్లో సమావేశాలను విజయవంతం చేయాలి
- జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులతో మంత్రి గంగుల కమలాకర్ సన్నాహక సమావేశం





**కరీంనగర్, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునమేరకు కరీంనగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సుమారు 3వేల మంది ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించాలని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని మన్త్రి నివాసంలో ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షుడు జీ.వీ.రామకృష్ణారావులతో ఈ నెల 25న నిర్వహించే నియోజకవర్గ సమావేశం గురించి మంత్రి గంగుల కమలాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ .. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని ప్రతి కార్యకర్త గుండె నిండా గులాబీ జెండా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డు, ఊరిలో ఇప్పటికే జెండా గద్దెల నిర్మాణంలో పూర్తయిందన్నారు. నిర్మాణంలో కానీ చోట గద్దెల నిర్మాణం చేపట్టి .. ఈ నెల 25న ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో, గ్రామాల్లో అయితే గ్రామ శాఖ ఆధ్వర్యంలో గులాబీ జెండా ఎగురవేసి పార్టీ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో సుమారు 3వేల నుండి 5వేల ముఖ్య కార్యకర్తలు హాజరై సమావేశాలను విజయవంతం చేయాలని అన్నారు. ఆయా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ, మండల పార్టీ అద్యక్షులు సమన్వయంతో సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో రాజశ్రీగార్డెన్, మానకొండూర్ నియోజకవర్గంలో సుప్రీం ఫంక్షన్ హాల్, చొప్పదండి నియోజకవర్గం సమావేశం గంగాధర మండల కేంద్రంలోని బీఏఎస్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలు ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు జరుగుతాయని, భోజన విరామం తరువాత కూడా జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్‌లతో పాటు జిల్లా అధ్యక్షులు సుడా చైర్మన్ జీ.వీ.రామకృష్ణారావు, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, ఎంపీపీలు పిల్లి శ్రీలత మహేష్, తిప్పర్తి లక్ష్మయ్య, జడ్పీటీసీలు పురమల్ల లలిత శ్రీనివాస్, పిట్టల కరుణారవీందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ జడ్పీకో.ఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ పాల్గొన్నారు.

# నిర్మాణ రంగ కార్మికులందరికీ సంపూర్ణ ఆరోగ్య పరీక్షల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న నిర్మాణ రంగ కార్మికులందరికీ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కార్మికులకు వైద్య పరీక్షలు చేయుటకు మెడికల్ హెల్త్ క్యాంప్ శిబిరాలు ఏర్పాటుపై బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సంబందిత అధికారులతో, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమీక్షించారు. జిల్లాలో రిజిస్టర్ చేసుకున్న 39,752 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహణపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రతి మండల కేంద్ర పరిధిలో క్యాంపులు ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడికి 50 రకాలకు పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య కార్డు అందిస్తామని తెలిపారు. కార్మికులు ఉపాధి కొల్పోకుండా క్యాంపు సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.కోటేశ్వర్లు, గోదావరిఖని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.శ్రీకాంత్, సిఎస్‌పి మెడికల్ క్యాంప్ కో ఆర్డినేటర్ రవి తేజ, ట్రేడ్ యూనియన్ లీడర్లు సిహెచ్.స్వామి, వెంకటేష్, పెర్క రాజమల్లు, ఎస్.చంద్రశేఖర్, మహేష్, బ్రహ్మాచారి, మల్లేష్, అంజయ్య, వెంకటేశం, రాజమౌళి, మధూకర్, ఏసుదాసు, రామస్వామి, లక్ష్మినారాయణ, తిరుణహరి, సుధాకర్, అబ్దుల్లా, హాఫీజ్, ఎం.రవి, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జె.రాము, సంబంధిత అధికారులున్నారు.

# 15 రోజుల పాటు ఆహ్లాదకరంగా సమ్మర్ క్యాంప్ నిర్వహణ

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో విద్యార్థుల కోసం 15 రోజుల పాటు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమ్మర్ క్యాంప్ నిర్వహణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లాలో టిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలికలు, రామగుండం, గర్రెపల్లి విద్యాలయాల్లో ఏప్రిల్ 22 నుంచి మే 6 వరకు 15 రోజుల పాటు సమ్మర్ క్యాంప్ నిర్వహిసు_్తన్నామని తెలిపారు. ఈ క్యాంప్‌లలో ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదవుతున్న కరీంనగర్ రీజియన్‌కు చెందిన విద్యార్థులు ప్రతి క్యాంప్‌లో 200 మంది వరకు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఎం.మంజూల, గర్రెపల్లి పాఠశాల ప్రిన్సిపాల్ అరుణశ్రీ, పెద్దపల్లి ప్రిన్సిపాల్ సత్య ప్రసాద్ రాజు, ఆఫీసర్ సిబ్బంది వేణుగోపాల్, రామక్రిష్ణ, రాజశేఖర్ తదితరులున్నారు.

# అగ్రి లీగల్ ఏయిడ్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి






**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట రైతువేదిక నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అగ్రి లీగల్ ఏయిడ్ క్లినిక్ సెంటర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ బి.సుజై అధ్యక్షతన అగ్రి లీగల్ ఏయిడ్ క్లినిక్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ మాట్లాడుతూ రైతులకు ఉన్నటువంటి భూసంబంధిత, వ్యవసాయ సంబంధిత అవరోధాలను ఎదుర్కొనడానికి లీగల్‌గా ఉచిత న్యాయ సలహాలు రైతులకు ఇవ్వడం కొరకు ఈ యొక్క అగ్రి లీగల్ ఏయిడ్ క్లీనిక్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. కావున రైతులు వారి యొక్క సమస్యల పట్ల కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా ఈ సెంటర్ ద్వారా వారి యొక్క పిర్యాదులను న్యాయస్థానాలకు తెలియజేయడంతో పాటు ఉచితంగా వారికి న్యాయ సలహాలు అందించబడతాయని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.భగవాన్‌రెడ్డి, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత, వ్యవసాయ సహాయక సంచాలకులు జి.సునీత, మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత, తహసీల్దార్ మాధవి, డిప్యూటి తహసీల్దార్ వరలక్ష్మి, గిరిదవర్ రవి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, నీల తిరుపతి, మౌనిక, సంపత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రెండు ఫోన్‌లను బాధితులకు అప్పగించిన జిల్లా ఎస్పీ

- మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి
- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దొంగతనానికి లేదా పోయిన మొబైల్‌ని తిరిగి పొందడానికి సిఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ భాస్కర్ తెలిపారు.బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయినటువంటి రెండు ఫోన్‌లను బాధితులకు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనానికి లేదా ఫోన్‌లను వెతికి పెట్టడానికి కొత్తగా ప్రవేశపెట్టిన ఈ సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్యూప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రర్) అనే అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టిఫోన్ లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూత నిస్తుందని అన్నారు.మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ద్వారా పిర్యాదు చేయాలని సూచించారు.సెకెండ్‌హాండ్ ఫోన్‌లు కొనేముందు అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎమ్‌ఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టిఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందని అన్నారు.మంచాల సతీష్‌కుమార్ అనే వ్యక్తి జగిత్యాల పట్టణంలోని హనుమాన్‌వాడలో కిరాణం షాపు నిర్వహిస్తుంటాడు.ఇతను తన మోబైల్‌ను తేది 13-04-2023 నాడున పోగొట్టుకున్నాడు.వెంటనే సదరు వ్యక్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు పిర్యాదు చేయడం జరిగింది.నూతన టెక్నాలజీ అయినా సిఈఐఆర్‌ను ఉపయోగించి ఆ యొక్క మొబైల్ కోరుట్లలో ఉన్నదని గుర్తించిన పోలీసులు ఫోన్‌ని స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తికి ఇవ్వడం జరిగింది.మోతె ప్రభాకర్ అనే వ్యక్తి మన ఊరు మన బడి లో చెందోళి గ్రామం ఎలక్ట్రానిక్‌గా విదులు నిర్వహిస్తుంటారు.ఇతను తమ మొబైల్‌ను తేది 08-02-2023 రోజున పోగొట్టుకున్నాడు.వెంటనే అతను గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.నూతన టెక్నాలజీ అయినా సిఈఐఆర్ ని ఉపయోగించి ఆ యొక్క మొబైల్ పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌లో ఉన్నదని గుర్తించిన గొల్లపల్లి పోలీసులు ఫోన్‌ని స్వాధీనం చేసుకొని బుధవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్, పాపయ్యపల్లె గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో మేజర్ మైనర్ వర్క్స్, వాటర్ సప్లై వర్క్స్, ఎలక్ట్రిఫికేషన్, వాష్ రూమ్స్, టాయిలెట్ వర్క్స్, కాంపౌండ్ వాల్, పాఠశాలకు పెయింటింగ్, ఫర్నీచర్ పనుల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సందర్శనలో భాంగా క్లాస్ రూమ్స్‌ను పరిశీలిస్తూ విద్యార్థుల ప్రతిభ పాటవాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పాఠశాల నిర్వహణపై సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయులు పొన్నాల బాల్‌రెడ్డి, రాజేందర్‌రావు, మండల ఎఫ్ఎల్ఎన్ అధికారి దూస గోవర్ధన్, గ్రామ సర్పంచ్ పద్మ జవహర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

